సంపుటం 18 సంచిక 177

రిజిష్టరు నెం- H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 8—7—1960 శుక్రవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు 7 నయాపైసలు

101187

ముగ్గురు కమర్షియల్ టాక్స్ అధికారులఅరెస్టు

హైదరాబాద్, జులై 7: పాలిబండాలోని ప్రజారెస్టారెంట్ అను హోటల్ యజమానినుండి రు. 100 లంచం పుచ్చుకుంటుండగా గత బుధవారమునాడు అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ శ్రీ దొరై స్వామి, కమర్షియల్ టాక్స్ ఇన్స్పెక్టర్లు శ్రీ గుండే రామారావు, శ్రీ టి. దశరథ్‌లు అరెస్టు చేయబడి బెయిలుపై విడుదలైనారు అకౌంట్లు సరిగా లేవని వీరు ఆహోటల్ యజమానిని బెదిరించిరు. 150లంచంగా కోరారట. కాని యజమాని వంద ఇవ్వడానికి ఒప్పుకొని పోలీసులకు తెలిపాడు. తర్వాత పన్నాగము ద్వారా వారిని లంచము పుచ్చుకుంటున్నప్పుడే అరెస్టు చేశారు.

దేశ రైతాంగానికి డా॥ పంజాబ్‌రావు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 7: కేంద్ర సిబ్బంది సమ్మె సందర్భముగా దేశములో శాంతిభద్రతల పరిపోషణకు యావచ్ఛక్తి వినియోగించి సాయపడాల్సిందిగా దేశములో రైతాంగానికి కేంద్ర వ్యవసాయమంత్రి, భారత కృషికసమాజ్, యువకర్షక సంఘాల అధ్యక్షుడునగు డా॥ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ విజ్ఞప్తి చేశారు. అఖిలభారత మహిళా మహాసభ అధ్యక్షురాలు శ్రీమతి రమాశరణ్ సమ్మె కాలములో ప్రజలకు వీలున్నన్ని విధాల సాయపడాల్సిందిగా తమ సభ్యురాండ్రను కోరింది.

ఒకవంక సరిహద్దుల్లో మృత్యువుతో పోరాటం, ఇటు సమ్మెతో?

ప్రధాని నెహ్రూ తన ఐదురోజుల కాశ్మీర్ పర్యటన సందర్భములోనూ లడక్ రాజధాని లెహ్‌కు ఇతర ఉత్తర సరిహద్దు స్థావరాలకు వెళ్ళారు. ఆయనతో సర్వసేనాని జనరల్ తిమ్మయ్య ప్రభృతులున్నారు.

ప్రజలకు అసౌకర్యంకలిగించే ఏచర్యకూ దిగే హక్కు ప్రజాసేవకులైన ఉద్యోగులకు లేదు సమ్మెఅనుచితం,బాధ్యతారహితం

భవిష్యత్తునే చీకటిమయం చేసే యీపరిస్థితిలో రాజీబేరాల ప్రసక్తేలేదని ప్రధాని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, జులై 7

కేంద్ర ప్రభుత్వోద్యోగులు తలపెట్టిన సమ్మె బాధ్యతారహితము, అనుచితమునని పేర్కొంటూ ప్రధాని శ్రీ నెహ్రూ యీరాత్రి ఒక బ్రాడ్‌కాస్టు విజ్ఞప్తి కావించినప్పుడు కేంద్ర సిబ్బంది సమ్మె జాతిని ఘాత పరిచే శక్తులకు ప్రోత్సాహకరము కాగలదన్నారు. ఆయన ఆవేశముతో ప్రసంగిస్తూ సరిహద్దుల్లో తీవ్ర సమస్యల నెదుర్కోవలసి వస్తున్న యీ తరుణములో యీ సమ్మె జాతికి వెన్నుపోటు పొడవడమువంటిదే నన్నారు.

పేకమిటీ సిఫార్సుల అమలును గురించి ప్రభుత్వం తరపున ఉద్యోగుల తరపున ప్రతినిధుల సంయుక్తసమాలోచనలకు ఏర్పాట్లు జరుపడానికి ప్రభుత్వంసిద్ధమేనని శ్రీ నెహ్రూ అన్నారు.

సమ్మెను విరమించుకోవాల్సిందిగా శ్రీ నెహ్రూ విజ్ఞప్తిచేస్తూ ఆయా సమస్యల పరిష్కారానికి సంప్రదింపులు మున్నగు ఇతరపద్ధతుల్ని అవలంబించుదామన్నారు. ఉత్తరసరిహద్దుల్లోకొండ ప్రాంతాలలో ఎక్కడో కీలకప్రాంతాలలో నిలిచి మనసరిహద్దుల్ని కాపాడుతున్న మనవారు మన అందరి సంపూర్ణ సహాయ సహకారాల్ని ఆశిస్తూ ఉంటారు. ఈతరుణంలో సమ్మె అనుచితం, బాధ్యతారహితం అనినెహ్రూ అన్నారు.

ఉద్యోగుల కోర్కెల్ని అంగీకరిస్తే ద్రవ్యోల్బణ విషవలయం పెరిగి బాహ్యంగా కనిపించే లాభంవల్ల ఉద్యోగులకెట్టి ప్రయోజనమూ ఉండని పరిస్థితి ఏర్పడగలదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

ఉద్యోగుల డిమాండ్లను తీర్చినట్లయితే తృతీయప్రణాళిక అమలుపరచడానికి మనకుగల సాధన సంపత్తి బలహీన పడిపోగలదన్నారు.

ఏ భవిష్యత్తును ఉజ్జ్వలంచేసుకోడానికి మనమంతా శ్రమిస్తున్నామో ఆ భవిష్యత్తును చీకటిమయం చేస్తూ దేశ ఆర్థిక రక్షణ శక్తులను యీసమ్మె బలహీన పరచగలదని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈవిధంగా దేశ భవిష్యత్తుకే ముప్పువాటిల్లబోతున్నప్పుడు ఇక రాజీ బేరాల ప్రసక్తే ఉండదని నెహ్రూ తెలిపారు.

ఈ సమ్మె సాధారణ పారిశ్రామిక వివాదంవంటిది కాదనీ దీనివల్ల దేశములో అరాచక స్థితి ప్రబలగలదనీ శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

ఇటీవల తాను లడక్ ప్రాంతంలో పర్యటించివచ్చిన విషయాన్ని ప్రస్తావించి శ్రీ నెహ్రూ అక్కడ మృత్యుముఖాన నిలబడి దేశ రక్షణకు మనవారు కొందరు కృతనిశ్చయులై ఉండగా ఇక్కడ మనవారే మరికొందరు సమ్మెలకు పూనుకోడం ఎంత విచిత్ర విషయం - అని పేర్కొన్నారు

తాము ప్రజా సేవకులమని ఉద్యోగులు గ్రహించాలనీ మన ప్రభువులైన ప్రజానీకానికి ఏవిధమయినఅసౌకర్యం అవకారం కలిగించే ఏచర్యగాని తీసుకొనే హక్కు మనకు లేదని కూడా గ్రహించాలనీ శ్రీ నెహ్రూఅన్నారు.

సమ్మెజాతివ్యతిరేకచర్య

ప్రధాని నెహ్రూ యీ వేళ కాంగ్రెసు పార్లమెంటుసభ్యుల సమావేశంలో కూడా ప్రసంగిస్తూ సమ్మె జాతివ్యతిరేక చర్య అని పేర్కొన్నారు. ప్రభుత్వోద్యోగుల కోర్కెలెటువంటివైనా వారు సమ్మెకు పూనుకోడం న్యాయం కాదనీ సమర్థనీయం కాదనీ నెహ్రూ అన్నారు. పారిశ్రామిక కార్మికులు మాత్రమే సమ్మెచేయవచ్చు. ప్రభుత్వం పరిశ్రమ కాదు. అత్యవసర సర్వీసుల నిర్వహణకు దెబ్బకొడుతూ జరిగే యీసమ్మె పరిశ్రమను సమాజాన్ని స్తంభింపజేయడానికే కావున యిది జాతి వ్యతిరేక చర్య అనడంలో సందేహంలేదన్నారు.

శ్రీ నగర్ నుండి నేడే ప్రధాని తిరిగివచ్చారు. హిమాలయా ప్రాంతాల్లో మన సేనలు కావిస్తున్న రక్షణ కృషి నాయన వివరించారు.

గంటసేపు జరిగిన యీ సమావేశానికి ఢిల్లీలోఉన్న 41 మంది కాంగ్రెసు ఎం.పి లు హాజరయ్యారు. శ్రీ నెహ్రూ అరగంటకన్న తక్కువ సమయమే యీ సభలో ఉన్నారు. తరువాత సమావేశానికి కార్యక్రమంత్రి శ్రీ నందా అధ్యక్షత వహించారు.

ప్రధానిప్రసంగం ఉద్యోగుల్ని మార్చజాలదు

శ్రీ ఎస్. ఎం. జోషి వ్యాఖ్య

బొంబాయి, జులై 7

ప్రధాని నెహ్రూ బ్రాడ్ కాస్టు ప్రసంగం తననేమాత్రం మార్చజాలకపోయిందనీ ఉద్యోగులు సమ్మెను విరమించుకోవలసిన అవసరం కనిపించదనీ సమ్మె సాగుతుందనీ యీరాత్రి సంయుక్త చర్యాసంఘ సభ్యుడు శ్రీ ఎస్.ఎం. జోషి చెప్పారు. ఉద్యోగులకు సమ్మె చేయాలని సరదా లేదనీ సిద్ధాంతాల మాటకు వస్తే వారుపనూ త్రం లొంగుబాటు చూపరని అన్నారు.

సమ్మెసమయంలో తమ ప్రాణాలకు అపాయం సంభవించినాసరే శాంతికి భంగంకలిగేట్లు ప్రవర్తించవద్దని ఆయన ఉద్యోగుల్ని కోరారు. ఎవరు ఉద్రేకపరచ ప్రయత్నించినా ఆ పన్నాగాలకు ఉద్యోగులు లోనుకారాదని ఆయన అన్నారు

నేడు బొంబాయిలో కూడా ఊరేగింపులు, సభలు జరిగాయి.

పునః పరిశీలనకు సిద్ధమే

మద్రాసు, జులై 7: ఆలిండియా రైల్వే మెన్స్‌ఫెడరేషన్ అధ్యక్షుడు, సంయుక్త చర్యాసంఘ స్థాయీసంఘ సభ్యుడు అగు శ్రీ గురుస్వామి నెహ్రూ విజ్ఞప్తి అంశాల్ని ఉద్యోగులు పరిశీలించకపోరనీ అయితే ఉద్యోగుల దృక్పథాన్నికూడా ప్రభుత్వము గమనించ గలగాలనీ అన్నారు. నెహ్రూ బెదిరింపులకు దిగకుండా సంప్రదింపుల ద్వారా పరిష్కార మార్గాన్నిసూచించినందు కాయన హర్షించారు. కాని నెహ్రూయే ఒకసారి ఇంటర్వ్యూ నిరాకరించారంటూ ఇప్పటికైనా చర్యాసంఘము గౌరవప్రద పరిష్కారానికి సుముఖమేనన్నారు.

కేంద్రకార్యాలయాలలో రాష్ట్ర ఎన్. జి. ఓ. లపని

ప్రతిఘటించాలని శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 7

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి నేడొక ప్రకటనలో జూలై 11నుండి సమ్మె ప్రారంభించ నున్న వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలలో పని చేయుమని కోరితే అంగీకరించవలదని అన్ని రాష్ట్రప్రభుత్వాల ఎన్. జి. ఓ. లకూ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రప్రభుత్వము తమ కలక్టరు ద్వారా ఎన్. జి. ఓ. లను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల స్థానములో పని చేయించడానికి చూడటము విచారకరమన్నారు. ఈప్రతిపాదన తీవ్ర పరిణామాలకు దారితీస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వము సాంకేతికముగా గాని నైతికముగాగాని కేంద్రప్రభుత్వ కార్యాలయాల పని లో జోక్యము కలిగించుకోరాదన్నారు.

శాసనసభలో సవాలు చేయరాదు

హైదరాబాద్, జులై 7

శాసనసభలో సభ్యులు సవాలు చేయరాదనీ, అది పార్లమెంటరీ సాంప్రదాయం కాదనీ నేడు స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు రూలింగ్ యిచ్చారు.

ప్రస్తుత విధంగా భూమి పరిమితి బిల్లు వలన ఒక కుటుంబం 108 ఎకరాల వల్లపు భూమిని నిలుపుకో గలిగితే రెవిన్యూ మంత్రి శ్రీ రంగారెడ్డి తన మంత్రి పదవికి రాజీనామా యివ్వగలరా? అని ప్రశ్నిస్తూ మంత్రి మరోవిధంగా నిరూపిస్తే తన శాసన సభ్యత్వానికి రాజీనామా ఇస్తానని శ్రీ కె.ఎల్. నరసింహారావు (కమ్యూనిస్టు) సవాలు చేయగా స్పీకర్ అలా రూలింగ్ యిచ్చారు.

8 వ క్లాజు పరిశీలన సందర్భంగా మంత్రి శ్రీ నరసింహారావు చెప్పినట్లు ఒక కుటుంబం 108ఎకరాల తరిభూమిని నిల్పుకోగలదనడం సరికాదన్నారు.

నిజాంమనుమడు

హైదరాబాద్, జులై 7

హైదరాబాదు నిజాం మనుమడు రాకుమారుడు ముకర్రంజాకు రాష్ట్రపతి భారతీయసైన్యంలో గౌరవలెఫ్టినెంట్ హోదాను ప్రసాదించినట్లు రక్షణ మంత్రిత్వశాఖ నేడొకపత్రికా ప్రకటనలో వెల్లడించింది.

సగంమంది సిబ్బంది సమ్మె చేయదు

ఆంధ్రప్రదేశ్ తంతితపాలా సర్కిల్‌లో పరిస్థితి, ఏర్పాట్లను గురించి వివరణ

హైదరాబాద్, జులై 7

ఆంధ్రప్రదేశ్ తంతి తపాలా సర్కిల్‌లో సగము మంది సమ్మెలో చేరబోరని తా నాశిస్తున్నాననీ, సమ్మెలో చేరనివారు కొత్తగా సమ్మె కాలములో పనిచేసేందుకు నియమింపబడేవారూ కలిసి ప్రజలకు ఎట్టి అసౌకర్యము కలుగకుండా సర్వీసుల్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు జరిగాయనీ యీవేళ పోస్టుమాస్టరు జనరల్ మేనేజరు జె. ఎన్. సేన్ గుప్త వెల్లడించారు.

సమ్మె కాలములో వినియోగానికై ప్రజలనుండి అనేక శకటాలు, వ్యక్తులు స్వచ్ఛందముగా సాయపడటానికి ఏర్పాటు కావడము జరుగుతున్నదనీ వలంటీర్ల రిక్రూట్మెంటు సాగుతున్నదనీ అవసరమైన కొత్త ఉద్యోగుల్ని చేర్చుకోడానికి స్థానికాధికారులకు అధికారము ఇవ్వబడిందనీ శ్రీ సేన్‌గుప్త యీసాయంత్రము విలేఖరుల గోష్ఠిలో చెప్పారు. సమ్మె ఏ మాత్రము జరుగుతుందో తెలిసిన తరువాత క్రమముగా సర్వీసుల్ని పూర్తిగా నిర్వహించడానికి అవసరమైనంత మంది తీసుకోబడ గలరని కూడా ఆయన అన్నారు.

(సమ్మె కాలములో నిర్వహింపబడే తంతి తపాలా టెలిఫోన్ సర్వీసుల ఏర్పాట్లను నిన్ననే ప్రచురించాం సం॥)

సమ్మె కాలములో ప్రజాసహకారానికై ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ తంతి తపాలా సర్కిల్‌లో 55 గెజెటెడ్ ఉద్యోగులు. 10191 మూడోతరగతి ఉద్యోగులు, 8648 నాల్గో తరగతి ఉద్యోగులు, 1200 అదనపు ఉద్యోగులు పనిచేస్తున్నారు ఈ సర్కిల్ క్రింద 25 హెడ్ పోస్టాఫీసులు, 991 సబ్ పోస్టాఫీసులు, 8290 బ్రాంచి పోస్టాఫీసులు, 10 డిపార్టుమెంటల్ టెలిగ్రాఫ్ ఆఫీసులు, 431 తంతి తపాలా కార్యాలయాలు, 143 టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీలు, 828 పబ్లిక్‌కాల్ ఆఫీసులు, 10 రిపీటర్ స్టేషన్‌లు ఉన్నాయి.

ఒకవేళ రైల్వే మెయిల్ సర్వీసు దెబ్బతినేట్లయితే విమానాల ద్వారా బస్సులద్వారా మెయిల్ సర్వీసు నడపడానికి ఏర్పాట్లు సాగినట్లు కూడా మేజర్ సేన్ గుప్త వెల్లడించారు.

ఖమ్మంలో రిక్రూట్మెంటు

కేంద్ర సిబ్బంది సమ్మె జరిగితేఅత్యవసర సర్వీసుల నిర్వహణకు గాను వెయ్యి మంది విద్యార్థికనిరుద్యోగులు, మరో వెయ్యి వలంటీర్లు రిక్రూటయి సిద్ధంగా ఉంచబడ్డారని ఖమ్మం జిల్లా పరిషదధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు, శ్రీ శీలం సిద్ధారెడ్డి (ఎం.ఎల్.ఏ) తెలిపారు.

(ఇలాగే వాలంటీర్లు ఇతర నిరుద్యోగుల రిక్రూట్మెంటు భారీయెత్తున సాగుతున్నట్లు ఇతర రాష్ట్రాల నుండి వార్తలు చేరుతూనే ఉన్నాయి- సం॥)

జనసంఘ కార్యదర్శి ప్రకటన

అఖిల భారత జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నేడొక ప్రకటనచేస్తూ కేంద్ర సిబ్బంది సమ్మెను ఎవరూ హర్షించబోరన్నారు. అయితే ధరలను అదుపులో పెట్టజాలక ప్రభుత్వం యీ స్థితి తెచ్చిపెట్టిందని విమర్శించారు. ప్రభుత్వానికిగాని ఉద్యోగులకు గానిసమ్మెఇష్టంలేని విషయమే కావున అనవసరపు ప్రతిష్టలకు పోక పరిష్కారానికిప్రయత్నించాలని ఆయన ఉభయులకూవిజ్ఞప్తి చేశారు. సమ్మె జరిగితే ప్రభుత్వం పట్ల ఉద్యోగుల నాయకుల పట్ల చాతుర్వర్ణం లోపించినట్లే కాగలదనీ ప్రధాని నెహ్రూ జోక్యం కలిపించుకోవాలనీ ఆయన కోరారు.

ఇండియా-చైనా సరిహద్దు వివాదం

ఉభయపక్షాల ప్రభుత్వోద్యోగుల మంతనాలు

న్యూఢిల్లీ, జులై 7

చైనా,ఇండియా ప్రధానమంత్రులు 1960 ఏప్రిల్ 25న జారీచేసిన సంయుక్త ప్రకటనను అనుసరించి, పెకింగులోకలుసుకున్న చైనా ఇండియా ప్రభుత్వోద్యోగులు యింతవరకు 10 పర్యాయాలు సమావేశం అయినట్లు విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడించింది. తాము చేయవలసిన పనినిగురించి తొలి చర్చలు పూర్తి అయినతర్వాత చైనా ఇండియాల సరిహద్దుకు సంబంధించిన వివిధ విషయాలను పరిశీలించి అసలు సంగతులను నిర్ధరించడంలో అనుసరించవలసిన క్రమాలపై ఉభయ పక్షాలు ఒక అంగీకారానికి వచ్చాయి. ఇరువాగుల ఉద్యోగులు ఇప్పుడు చర్చనీయాంశ ప్రణాళికలోని మొదటి అంశంమీద అంటే సరిహద్దు నైసర్గిక స్వరూపం స్థితి అనే విషయంపై మంతనాలు సాగిస్తున్నారు. ఉభయ పక్షాలు సరిహద్దు స్వరూపాన్ని గురించి అందజేసిన సమాచారంపై వారు ప్రస్తుతం వివరణలు సేకరిస్తున్నారు.

భూసంస్కరణ బిల్లులో 15 వ క్లాజువరకూఆమోదం

4, 9, 13 క్లాజుల పరిశీలన వాయిదా : బిల్లును పాంతీయ కమిటీకి నివేదించ నవసరంలేదని శాసనసభలో స్పీకర్ రూలింగ్

హైదరాబాద్, జులై 7

ఉభయ సభల సంయుక్త సెలక్టు కమిటీ నివేదించిన విధంగా వ్యవసాయ భూముల పరిమితి బిల్లు క్లాజువారీ పరిశీలనను రాష్ట్ర శాసనసభ నేడు ప్రారంభించినది. ఈ బిల్లును తెలంగాణ ప్రాంతీయ కమిటీకి నివేదించాలని అంతకుముందువచ్చిన ప్రతిపాదనను స్పీకర్ నిరాకరిస్తూ యీ బిల్లులోని అంశం తెలంగాణ ప్రాంతీయ కమిటీ అధికారానికి లోబడినది కాదన్నారు.

రెండో క్లాజుకు మొత్తం ఆరు సవరణలు ప్రతిపాదించబడినవి. శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (స్వ) ఒక సవరణలో "పరిమితి భూమి" అంటే ఏటారు. 3,600 నికరాదాయం వచ్చే భూమి అని నిర్వచించాలన్నారు.

ఈ బిల్లు క్రింద భూమి ఏ తరానికి చెందినదో ఆ వర్గాన్నిబట్టి పరిమితి ఆధారపడి ఉంటుందనీ, భూమిలో పండేపంట ఆధారంగా ఆ వర్గం ఏదో లోగడనే నిర్ణయించబడిందనీ శ్రీ వావిలాల అన్నారు. ఆ తరువాత భూమిలో పంట పెరిగింది. వ్యవసాయోత్పత్తి ధరకూడ పెరిగింది. అందువలన వర్గీకరణను పునఃపరిశీలించడం అవసరం. అదే విధంగా భూమినుండి నికరాదాయం ప్రాతిపదికపై "పరిమితి ప్రాంతం" నిర్ణయించబడాలి.

రెవిన్యూమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి సవరణను వ్యతిరేకిస్తూ బిల్లులోని నిర్వచనాన్ని సవరించవలసిన అవసరం లేదన్నారు. సభ నోటిమాట వోటుతో సవరణను నిరాకరించినది.

సభ 81-23 ఓట్లతో శ్రీ గుజ్జల ఎల్లమందారెడ్డి, మరో14గురు కమ్యూనిస్టులు నోటీసు యిచ్చిన మరో సవరణను త్రోసివేసింది. 8 మంది స్వతంత్రులు తటస్థంగా ఉన్నారు. ఈ సవరణ "కుటుంబం" అనే పదానికి కొత్త నిర్వచనాన్ని సూచిస్తున్నది.

కమ్యూనిస్టుపార్టీకి చెందిన 15మంది సభ్యులు నోటీసు యిచ్చిన మరో సవరణ విషయంలో కూడ ఓటింగ్‌కు పట్టుపట్టారు. అప్పుడు 88-25 ఓట్లతో సవరణ వీగిపోయింది. స్వతంత్రపార్టీ సభ్యులు ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు చేశారు.

ఈ సవరణ ఐదుగురు సభ్యులకు మించని ప్రతి కుటుంబానికీ బిల్లులో సూచించబడినట్లు నాల్గున్నర రెట్లుగాక మూడురెట్లే కుటుంబ కమతం పరిమితిగా ఉండాలని సూచిస్తున్నది. ఇతర సవరణలు నోటిమాట ఓటుతో వీగిపోయినవి. అప్పుడు సవరణ లేకుండానే రెండోక్లాజు ఆమోదించబడింది.

మూడో క్లాజుకు మూడు సవరణలపై ఓటింగ్ జరిగింది. అందులో రెండు సవరణల్ని కమ్యూనిస్టుపార్టీ, ఒక సవరణను స్వతంత్ర పార్టీ ప్రతిపాదించినవి.

ఈ క్లాజుకు కమ్యూనిస్టులు ప్రతిపాదించిన సవరణపైకూడ స్వతంత్ర పార్టీ ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు చేసింది. ఈ సవరణ ఐదు గురికి మించని సభ్యులుగల కుటుంబంలోని సభ్యులందరకూ విడివిడిగాగల భూములన్నిటినీ పరిగణించి పరిమితిని నిర్ణయించాలని కోరుతున్నది.

స్వతంత్రపార్టీకి చెందిన యిద్దరు సభ్యులు ప్రతిపాదించిన ఒక సవరణకు కమ్యూనిస్టు సభ్యులు వ్యతిరేకంగా ఓటు చేశారు. ఈ సవరణ కుటుంబ కమతానికి ఏడున్నర రెట్లు పరిమితి నిర్ణయించాలని కోరుతున్నది. 108-6 ఓట్లతో సవరణ వీగిపోయింది.

ఈ ఓటింగ్ ఫలితాన్ని స్పీకర్ ప్రకటించగానే కాంగ్రెసు-కమ్యూనిస్టులమైత్రి యీ ఓటింగ్‌వలన తేలిందన్నారు.

ఈ క్లాజుకు మిగిలిన సవరణలు ఓటింగ్‌కు పెట్టకపోవడమో లేక త్రోసివేయబడటమో జరిగింది; సభమూడో క్లాజును ఆమోదించినది.

రెవిన్యూమంత్రి కోర్కెపై క్లాజు పరిశీలన వాయిదా వేయబడింది.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (స్వ) సవరణను 65-25 ఓట్లతో త్రోసివేసి సభ ఐదోక్లాజును ఆమోదించినది. ఆ సవరణ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమతాల (లెక్కల) చట్టం 1957 తేదీ నాటికి పరిమితికి మించిన భూమిగల ప్రతివ్యక్తీ తన మొత్తం భూమి ఎంతో ప్రకటించాలనీ సూచిస్తున్నది. తన సవరణను ప్రభుత్వం ఆమోదించక త్రోసివేసినందుకు నిరసనగా శ్రీ వావిలాల వాకౌట్ జరిపారు. ఈ సవరణఆమోదించబడితేనే కొంత అదనపు భూమి ఉంటుందని శ్రీ వావిలాల అన్నారు.

ఏడవ క్లాజుపై ప్రతిపక్షం ఓటింగ్‌ను కోరగా 81-24తో సవరణవీగిపోయింది. అర్గురు స్వతంత్రపార్టీ సభ్యులు తటస్థంగా ఉన్నారు.

ఒక ప్రభుత్వ సవరణనుచేర్చి "పరిమితి ప్రాంతం" నిర్ణయానికి సంబంధించిన ఆరవక్లాజును సభఆమోదించినది. ఎక్కువచర్చ లేకుండా భూమిని వదలుకోడానికి సంబంధించిన ఏడవ క్లాజును కూడ సభ ఆమోదించినది.

(నాలుగవపేజి చూడుడు)

తెలంగాణలో కూడా మద్య నిషేధం

సత్వరమే అమలు జరపాలని ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ సంఘ అభ్యర్థన

ఏలూరు, జులై 7

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సంఘ సర్వసభ్యసమావేశం జులై 5 వ డా॥ డి. రాజశేఖరరావు యింట జరిగినప్పుడు వచ్చే ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సమ్మేళనం అక్టోబర్ రెండోవారంలో నాగార్జునసాగర్‌లో జరపాలని నిర్ణయించబడింది. ఆసందర్భంలో అక్కడ ఒక ఖాదీ, గ్రామపరిశ్రమల ప్రదర్శనాన్ని అఖిలభారత ఖాదీ కమీషన్ అధ్వర్యములో ఏర్పాటుచేయాలని నిర్ణయించబడింది

ఈసమావేశానికి హాజరయినవారిలో శ్రీయుతులు ప్రభాకర్జీ, ఎర్నేని సుబ్రహ్మణ్యం; సాధుసుబ్రహ్మణ్యం, డి. రాజశేఖరరావు రాఘవన్. వెంపటి సూర్యనారాయణ, సి వి. చారి, ఎల్. రాజగోపాలరావు, యు. రామశాస్త్రి, కె. అప్పారావు, జి. గణపతిశాస్త్రి, ఎ. లక్ష్మీనారాయణ హాజరయినవారిలో ఉన్నారు.

మద్యనిషేధాన్ని తెలంగాణప్రాంతానికి కూడా విస్తరింపజేయాలని ఈ సమావేశం రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది

మరో తీర్మానంలో కడప జిల్లా తదితర ప్రాంతాలలోని గ్రామదాన ప్రాంతంలో బేసిక్ విద్యపై ఒకవిద్యాలయాన్ని నిర్వహించే అవకాశాల్ని పరిశీలించమని శ్రీ ఎల్. రాజగోపాలరావు కోరబడినారు. భూదానోద్యమంద్వారా రాష్ట్రంలో సేకరించబడిన భూమిని బీదప్రజలకు త్వరితంగాపంచిపెట్టాలని యీసమావేశం సర్వోదయ కార్యకర్తల్ని కోరింది.

హైదరాబాదు టంకసాల కార్మికుల సమ్మె

కేంద్ర సిబ్బందితోపాటు 11న

హైదరాబాద్, జులై 7

హైదరాబాదు టంకసాలలో పని చేస్తున్న 850 మంది వర్కర్లు కేంద్ర సిబ్బందితోపాటు జులై 11న సమ్మె చేయడానికి నిర్ణయించారు.

మింట్ కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ గోవిందాచారి నేడీవిషయాన్ని ప్రకటించారు. సమ్మె బ్యాలట్ గ్రహణబడిందనీ సమ్మె నోటీసుఇవ్వడానికి తనకుకార్మికులుఅధికారమిచ్చారనీఆయనన్నారు.

చేవెళ్లలో శ్రీ రంగారెడ్డికి తులాభారం, 12 వేల నిధి

పజ్రోత్సవ సందర్భంగా ఆ నిధిని రెండు సంస్థల భవన నిర్మాణాలకై విరాళంగా ప్రకటన

చేవెళ్ళ, జులై 7

ఉప ముఖ్య మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పజ్రోత్సవ పంథంవారు యీసాయంత్రంచేవెళ్ళలో శ్రీరంగారెడ్డిని 6900 రూపాయి నాణాలతో తూచి మరో 5200 రూపాయలు కలిపి మొత్తం రు.12వేలు ఆయనకు సమర్పించారు.

శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఆ 12వేల నుండి 7వేలు సర్దార్‌నగర్ పాఠశాల భవన నిర్మాణమునకు, 5 వేలు చేవెళ్ళ తాలూకా ప్రసూతి గృహనిర్మాణానికివిరాళంగా వెంటనే ఇచ్చారు. నేడు జరిగిన శ్రీ రంగారెడ్డి పజ్రోత్సవసభకు హైదరాబాద్ జిల్లా పరిషదధ్యక్షులు డా॥ ఎం.ఎన్. లక్ష్మీనరసయ్య అధ్యక్షతవహించారు: 5వేల మంది ప్రజలు హాజరయ్యారు.

అంతకుముందు శ్రీ రంగారెడ్డిని వైభవంగా ఊరేగించారు.

పజ్రోత్సవకమిటీ కన్వీనర్ డా॥ విఠల్ రావు ఉపముఖ్యమంత్రికి వెంకిటేస్కెట్ బహూకరించారు. శ్రీయుతులు పి. రామస్వామి (ఎం.పి), నంగెం లక్ష్మీబాయి (ఎం. పి), వి. రామారావు(ఎం.ఎల్.ఏ), వరకాంతం గోపాలరెడ్డి, చేవెళ్ళ సమితి అధ్యక్షులు పి కిషన్‌రావు, హరికిషన్, కె. శర్వలింగం మున్నగువారు ప్రసంగించారు.

శ్రీ కొండా గోపాలరెడ్డి ధన్యవాదా లర్పించారు. (ప్ర.వి)

చర్యా సంఘం పిలుపు ననుసరించి సంయుక్త చర్యాసమితి ఊరేగింపులు, బహిరంగ సభలు జరిపింది. హైదరాబాద్‌లోని తంతి తపాలా, ఏ. జి. ఆఫీసు, ఇన్‌కంటాక్స్ ఆఫీసు తదితర కేంద్ర శాఖల ఉద్యోగులు 10 వేల మంది ఫతేమైదాన్‌లో కూడి ఊరేగింపుగా ప్రదర్శనగా కోఠికి వెళ్ళి అక్కడ బహిరంగసభ జరిపారు. సికింద్రాబాద్‌లో కూడా రైల్వే ఉద్యోగులు ఊరేగింపు జరిపారు.

మీ దుస్తులపై మంచి శ్రద్ధ వహించుటకు వాటిని

ఫ్యాషన్ ఎలక్ట్రిక్-డ్రై క్లీనర్స్

మరియు "క్వాలిటీ క్లీనర్స్‌కు" పంపించండి

[A. A]

హైదరాబాద్, వరంగల్ పిలుపు

మీ బాధల నివారణకొఱకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని



సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, బోదకాళ్ళు, లుకోడర్మా, ఉబ్బసము, హిస్టీరియా, అతి మూత్ర వ్యాధి మొదలగు దీర్ఘ వ్యాధులనిర్మూలనకు-

(1) హైద్రాబాదు నందు ప్రతి నెల 9 వ తేదీ (సా॥ 3-0 నుండి 7-30 గం॥) 10 తేది ఉ॥ 7-30 నుండి, మ॥ 12-0 గం॥ తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591)

(2) వరంగల్: ప్రతినెల 10 వ తేదీ (సా॥ 3-0 నుండి 7-0 గం॥ వరకు) గదేశ్ భవన్, బోర్డింగ్ & లాడ్జింగ్ చౌరస్తా, స్టేషన్‌రోడ్.

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు పిరువి మానము లో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

జైపూర్ బ్యాంకును దోచిన సలావుద్దీన్ అరెస్టు

బొంబాయి, జులై 7

జైపూర్ బ్యాంక్ దొమ్మి సందర్భంలో బొంబాయి పోలీసులు వెంటాడుతున్న సలావుద్దీన్ అబ్దుల్ రవూఫ్ బొంబాయి సి.ఐ.డి. కార్యాలయంలో తనకు తానై పోలీసులకు చిక్కాడు. ఇతని అరెస్టుతో ఒక బేర్ సింగ్ అనే కర్తార్ సింగ్ తప్ప మిగతావారు చిక్కారనీ, ఇతని అరెస్టుకు గూడ పోలీసులు దేశవ్యాప్త బందోబస్తు చేశారని పత్రికా ప్రతినిధులకు బొంబాయి నేరశాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీ వి. స్వామి అన్నారు. ఈ దొమ్మికి ప్రధాన కారకుడైన అబ్దుల్ రహమాన్ ఇదివరకే పోలీసులకు చిక్కాడు. జూన్ 4 వ తేదీన బ్యాంక్‌లో 5 గురిని కత్తితో పొడిచి రు. 1,05,500 లను దోచిన దాంట్లో నుండి ఇంతవరకు పోలీసులు రు. 45 వేలను స్వాధీన పర్చుకున్నారు.

మహబూబ్‌నగర్‌లో పాఠశాల భవనముల కొరత

మహబూబ్‌నగర్, జులై 7

మహబూబు నగరంలో ప్రస్తుతము 8000 మంది విద్యార్థులు ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలలో ఉన్నట్లు తెలిసినది. నగరంలో మొత్తం 18 పాఠశాలలున్నాయి. ఇందులో (12 ప్రాథమిక, 3 మాధ్యమిక 3 ఉన్నత పాఠశాలలు) వీటిలో ఆయిదు పాఠశాలలకు మాత్రమే స్వంత భవనములున్నాయి. రోజురోజుకు విద్యార్థుల సంఖ్య పెరుగుటవల్ల కిరాయి భవనములలో స్థలము లేకవిద్యార్థులు ఇబ్బందిపడుచున్నారు. ముఖ్యంగా బాలికల ఉన్నత పాఠశాల శిథిలావస్థలోఉన్న కిరాయి భవనంలో నున్నది. ఈభవనమువల్లతమకు ప్రమాదముకలదనీ, ప్రభుత్వము స్వంత భవనము నిర్మించవలెనని కోరుతూ అయిదారువందల మంది బాలికలు జులై 2వ తేదినాడు తమ ఇబ్బందిని కలెక్టరుకు తెలుపుకున్నారు. జిల్లా విద్యాశాఖవారు ఈ బాలికల ఉన్నత పాఠశాలను విద్యార్థులుగల కేంద్ర ప్రాథమిక పాఠశాలకు మార్చుచున్నట్లు తెలిసినది. దాదాపు ఆరువందల మంది విద్యార్థులుగల ఈపాఠశాలను ఎక్కడకు మారుస్తారో తెలియదు. ప్రతి పాఠశాలకు ఏదోఒక సమస్య ఉన్నందువల్ల విద్యార్థులు శ్రమ పడుచున్నారు.

(మా. వి)

గ్రామాలకు విద్యుత్ సరఫరా

కరీంనగర్, జులై 7

కరీంనగర్ జిల్లాలో ఇంతవరకు 61 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడినది: యీ గ్రామాలకు విద్యుత్ శక్తి సరఫరా వల్ల వెలకు రు. 25వేల ఆదాయంవస్తున్నట్లు డిపార్టుమెంటు నివేదిక వల్ల తెలుస్తున్నది.

శార్వరి సం॥ ఆషాఢ శు॥ పూర్ణిమ రా 1-7 మూల ఉ 9-29 ఉ వ 8-5 మొ: 10-29 వరకు సా వ 5-51 మొ: 7-15 వరకు (శాలివాహన శకము: 17-4-1882) 1960 జూలై 8 శుక్రవారము

"తరణి శశాంకులతేజస్స్ఫురణము లేకున్న యట్లు భూజనములు నిర్భర దురితతం జేడ్పడు దురు నరపాలక విహిత పాలనము లేకున్నన్."

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 జూలై 8

శుక్రవారము

అధిక వర్షాలు - వరద నష్టాలు

మన దేశములో ప్రతి సంవత్సరము వాన కాలములో వరదల నష్టాలు అనివార్యమైన సంఘటన లగుచున్నవి. నదులుఉప్పొంగి, వాగులు విజృంభించి, చెరువులు తెగిపోయి, వరదలు చెలరేగి అపారమైన జననష్టము, ప్రాణనష్టము ప్రతి సంవత్సరము కలుగజేయుచున్నవి. కొన్ని సందర్భాలలో రైలు ప్రయాణాలకు ఆటంకము కలిగి, ప్రమాదాలుకూడ జరుగుచున్నవి. ఈ విధముగా సంభవించుచున్న అపారమైన ఆస్తి నష్టమును, ప్రాణనష్టమును నివారించవలసిన ఆవశ్యకత యెంతయోకలదు. వరద బాధితుల సహాయార్థము తాత్కాలికముగా కొంత కృషి జరుగుచున్నప్పటికిని, యిందు వలన శాశ్వతమైన ప్రయోజన మేమియును కలుగుటలేదు. ఈ విషయమై తగినకృషి జరిగి, ఆసేతు హిమాచలము ప్రతిసంవత్సరము ప్రజలను బాధపెట్టుచున్న వరదల ఆగడమును అడ్డగించుట అత్యంత ఆవశ్యకమై యున్నది.

ఈ సంవత్సరము వరద నష్టాలు ప్రతి సంవత్సరానికన్న కొంత ముందుగనే ప్రారంభమైనవి. సాధారణముగా శ్రావణ, భాద్రపద మాసాలలో (ఆగస్టు, సెప్టెంబరు నెలలలో) యీ ప్రమాదాలు సంభవించుచుండెను. కాని యీ సారి ఆషాఢ మాసములోనే (జూన్ మాసాంతము, జూలై ప్రారంభము) వరదల ప్రమాదము ప్రారంభమైనది. ఈ విషయమై వివరాలు పత్రికలలో ప్రకటితమగుచున్నవి. ఇకముందు యీ జల ప్రమాదాలు యింకను యెంతగా అతిశయించునో తెలియదు. సకాలములో జాగ్రత్తపడి, సరియైన చర్యలు తీసికొనవలసి యుండును. లేకపోయినచో చాల నష్టము జరిగి ప్రజలు అత్యంతముగా బాధపడవలసి రాగలదు. ఈ కాలములో రైలు ప్రమాదాల విషయమై కూడ తగిన జాగ్రత్త తీసికొని అప్రమత్తతతో వ్యవహరించవలసి యుండును. రైల్వేశాఖయిందు కొరకు ప్రత్యేకమైన కట్టుదిట్టాలను గావించగలదని ఆశించుచున్నాము.

గుజరాత్ నుండి వచ్చిన యొక వార్త ప్రకారము జునాగడ్ జిల్లాలోని చౌకిపట్టణములో అధిక వర్షాల ఫలితముగా కలిగిన వరదల వలన ఆరుగురు చనిపోయినట్లును, కొన్నినూర్ల గుడిసెలు కూలిపోయినట్లును తెలియుచున్నది. మన దేశములో సాధారణమైన యిండ్లలోను, గుడిసెలలోను నివసించు వారి సంఖ్యయే హెచ్చుగానున్నది. ఒక మారు యిల్లుగాని, గుడిసెగాని కూలిపోయినచో, తిరిగి దానిని కట్టుకొనుటకు విశ్వ ప్రయత్నము గావించవలసి యుండును. జునాగడ్ రాజ్‌కోట్ మరియు రాజ్‌కోట్ భావనగరముల మధ్య రైళ్ళ రాకపోకలకు పెద్ద అవరోధము యేర్పడినదని కూడ గుజరాత్ వార్తలు తెలుపుచున్నవి. చౌకిస్టేషన్ ఆవరణలో గుడ్సుబండి వాగన్‌లు పట్టాలు తప్పిపోయినవి. ఈ వరదల మూలముగా సుమారు అయిదు నూర్లమందికి యిండ్లులేని పరిస్థితి యేర్పడినది. గుజరాత్ పరిస్థితి యిట్లుండగా, బెంగాల్ నుండి వరదలను గూర్చినవార్తలు మరికొన్ని వచ్చినవి. కలకత్తాలో అత్యధిక వర్షాలవలన సాధారణ ప్రజానీకముయొక్క దైనందిన వ్యవహారాలకు ప్రతిబంధకము కలిగినట్లు వార్తలు తెలుపుచున్నవి. డండం విమానాశ్రయములో విమానాల రాకపోకలకుకూడ ప్రతిబంధకము కలుగుచున్నది. హైద్రాబాదుకు వచ్చిపోవు విమానాలు చాలసారులు ఆలస్యముగా రాకపోకలుజేయుచున్నవి. కలకత్తా నగరములో ట్రాంలు, బస్సులు సక్రమముగా రాకపోకలు జేయలేకపోవుచున్నవనికూడ యీ వార్తలు తెలుపుచున్నవి.

ఆంధ్రప్రదేశ్‌లోగూడ వరద నష్టాలు జరుగుచున్న వార్తలు వచ్చుచున్నవి. మధిర తాలూకాలో చెరువులు గండ్లుపడి తెగిపోయినందువలన ఆస్తి నష్టము, ప్రాణహాని జరిగినవార్తలు వచ్చినవి. చౌటుప్పలవద్ద చెరువుతెగిపోయి, రోడ్డుమీద రాకపోకలు స్తంభించి, చాలనష్టము కలిగినది. చెరువులు, కుంటలు గండ్లుపడుట ప్రతిసంవత్సరము జరుగుచున్న సంఘటనలు. ఈ విషయమైకూడ తగినంత శ్రద్ధవహించవలసిన ఆవశ్యకతకలదు. ఈ వర్షాలవలన పునాస పంటలకు నష్టము జరుగుచున్నట్లు మాకు వార్తలు చేరుచున్నవి. ఈ విధముగా అధికవర్షాల ఫలితముగా వరదలువిజృంభించి,ఆస్తినష్టము, జననష్టము కలిగించుచు వ్యవసాయ కార్యకలాపాలకు ప్రతిబంధకమై ధాన్యోత్పత్తికి ఆటంకమగుచుండుట మిక్కిలి విచారకరమైన సంగతులు. గోదావరి నది యీసారికొంతశాంతముగా నుండగలదో లేక పూర్వము వలెనే క్రోధముతో విజృంభించగలదో తెలియదు. గోదావరి వరదలు ఆంధ్రదేశానికి అత్యంత నష్టదాయకములుగా నున్నవి; సమస్త భారతదేశానికే యీ వరదలు అపారమైన నష్టము కలుగజేయుచున్నవి. కావున దేశములోని అన్ని ప్రాంతాలయందును యీవిషయమైసకాలములో తగు జాగ్రత్తలను తీసికొనవలసి యుండును.

కార్పొరేషన్‌లో మజ్లిస్ నాయకుడు

ఒవైసీ కొడుకు ఎన్నిక

హైదరాబాద్, జులై 7

మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థ అధ్యక్షులు అబ్దుల్ వాహిద్ ఒవైసీ కొడుకు సుల్తాన్ సలాహుద్దీన్ ఒవాసి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని మజ్లిస్ పార్టీనాయకునిగా ఎన్నికైనాడు.

రు.70కి కనీస వేతనం హెచ్చింపు మరికొన్ని సదుపాయాలు

కేంద్ర ఉద్యోగులలో 40 శాతానికి లాభం

న్యూఢిల్లీ, జులై 7

కనీస వేతనాన్ని రూ. 80ల నుంచి రు. 70 లకు పెంచాలన్న వేతన నిర్ణాయక సంఘం సిఫార్సును ఆమోదించాలని ప్రభుత్వం నిర్ణయించడంవల్ల కేంద్ర ప్రభుత్వోద్యోగులలో దాదాపు నూరింట 40 వంతుల మంది అంటే దాదాపు 7 లక్షల మందికి లాభం కలుగుతుంది. గరిష్ఠ వేతనాన్ని పొందడానికి యింక్రిమెంటు రేటునుసూడా రెట్టింపుచేశారు. 11 సంవత్సరాల తరువాతకూడా ఉద్యోగి రూ. 85ల జీతంలోనే వుండకుండా కొత్త స్కేలు ప్రకారం రూ. 85ల వరకూ జీతం సంపాదించవచ్చు.

ఈ నిర్ణయంవల్ల లాభం పొందేవారిలో చౌకీదార్లూ, బంట్రోతులూ, మాలీలూ, స్వీపర్లూ, క్లీనర్లూ, బంగీ కట్టేవారూ, లెటర్ బాక్స్ పూయులూ, టెలిగ్రాఫు మెస్సెంజర్లూ మొదలైన వారున్నారు. వారి ప్రారంభ జీతం ఎక్కువ. ఇంక్రిమెంటు రేటు రెట్టింపు అయింది. స్కేలుకూడా విస్తృతంగా వుంది.

పైగా, కొత్త స్కేలు ప్రకారమే మొదటినుంచీ జీతం పుచ్చుకుంటు నట్లుగా, వారి ప్రస్తుతజీతం నిర్ణయించబడుతుంది. ఒక ఉదాహరణ చూడండి. పదేళ్ళ సర్వీసుచేసి రూ. 85ల ప్రాతిపదిక వేతనం పుచ్చుకుంటున్న ఉద్యోగి యిప్పుడు రు. 80ల ప్రాతిపదిక వేతనమూ, రూ. 10ల కరువుభత్యమూ పుచ్చుకుంటాడు.

ప్రాతిపదిక వేతనంలో పెరుగుదల వల్ల ఉద్యోగికి మరో రెండు విధాలుగాకూడా లాభిస్తుంది. మొదటిది: పింఛనూ, ఉద్యోగ విరమణ సందర్భంగా యిచ్చే గ్రాట్యుయిటినీ, యీ అధిక ప్రాతిపదిక వేతనం- ప్రకారమే లెక్కిస్తారు రెండవది సెలవుకాలంలో కూడా ఉద్యోగి యీ ఎక్కువ ప్రాతిపదిక జీతాన్ని పుచ్చుకుంటాడు.

ప్రభుత్వోద్యోగులకు నిర్ణయించిన కొత్త కనీస వేతనం ప్రభుత్వేతర సంస్థలలోఅలాంటి ఉద్యోగాలచేస్తున్నజీతాలకంటే మెరుగ్గానేవుంది. కనీస వేతనాల చట్టంక్రింద నిర్ణయించిన కనీస వేతనాలు, కొద్ది మినహాయింపులతో రూ. 80లనుంచి రు. 52-50 వరకూ వున్నాయి. కాని ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం రూ. 70లు.

వ్యవస్థీకృతమైన పరిశ్రమలో నిపుణుడుకాని కార్మికుని సగటు కనీస వేతనం రూ. 70 లకు మించదని లెక్కలవల్ల తేలింది. అయితే,ఎక్కువ ప్రతిఫలం ముట్టే పరిశ్రమలుకూడా వున్నాయి. ఉదాహరణకుబొంబాయిలో జవుళి మిల్లులలో నైపుణ్యంలేని కార్మికుల సగటు నెలసరి వేతనం దాదాపు రూ. 110/- అయితే, పెద్ద నగరాలలో పనిచేస్తున్న ప్రభుత్వోద్యోగులకు అధిక జీవన వ్యయానికి పరిహారంగా రూ. 7.50/-లూ, ఇంటిఅద్దె ఎలవెన్సు రూ. 10/-లూ అదనంగా పొందుతున్నారు.

కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగ పరిస్థితులు అంటే ఉద్యోగ విరమణ సందర్భంలో లాభాలూ, గ్రాట్యూయిటీ మొత్తం, వైద్య సౌకర్యాలు, గృహవసతి, సెలవు, సెలవు ప్రయాణపు రాయితీలూ భద్రత-యీ మొదలైన సౌకర్యాలు ప్రభుత్వేతర సంస్థలలోకంటే ఎక్కువ అనుకూలంగా వున్నాయి. ప్రభుత్వేతర సంస్థలలో నైపుణ్యంలేని పనివారికీ, తదితర సిబ్బందికీ సాధారణంగా ఇంక్రిమెంటు స్కేలు లేనేలేదు. కేంద్రప్రభుత్వంలో ఆ స్కేలు రు. 30న్నర-35క అయితే, పైన పేర్కొన్న వ్యత్యాసానికి అంత ప్రాముఖ్యం వుండేది కాదు కాని ఆ స్కేలును రు. 70-1-85కు పెంచడంతో దానికి ప్రాముఖ్యం హెచ్చుతుంది.

ఇప్పటివలె రు. 75 లలోగా కనీస మొత్తం రూ. 80ల జీతంతో ఉద్యోగ జీవితం ప్రారంభంచేసే ఉద్యోగి జీతం యిప్పటివలె రూ. 80ల వరకూ గాక రూ. 95ల వరకూ వెడుతుంది. అంటే యిప్పటి స్కేలు ప్రకారం ఉద్యోగికి జీతం, కరువుభత్యంతోసహా రు.78 33 వస్తే, కొత్త స్కేలు ప్రకారం రు. 88.75 వస్తుంది. అంటే నెలకు రూ. 10.42 ఎక్కువ వస్తుందన్న మాట.

కనీస ప్రతిఫలాన్ని నిర్ణయించే ముందు, ప్రస్తుత ఆర్థికాభివృద్ధి స్థాయి దృష్ట్యా, యింతకంటే అధిక కనీసవేతనాన్ని నిర్ణయించడం సాధ్యమవుతుందా అన్న విషయాన్ని పరిశీలించాలి. 1957-58తో ఆఖరైన తొమ్మిది సంవత్సరాలలోనూ, ప్రస్తుత ధరల ప్రకారం, తలసరి ఆదాయం రూ. 246.90, రూ. 291.50ల మధ్య మారుతూవచ్చింది ఒక్కరు మాత్రమే డబ్బు సంపాదించే నలుగురు సభ్యులుగల కుటుంబాన్ని ప్రమాణంగా (కార్మిక మహాసభ, కనీస వేతనాలతో సంబంధంగల తదితర సంస్థలూ స్థూలంగా అట్టి కుటుంబాన్నే ప్రమాణంగా ఎంచుకున్నాయి) తీసుకుంటే సగటు కుటుంబాదాయం (గరిష్ఠ) సాలుకు రూ. 1166లు. అంటే నెలకు దాదాపు రూ. 97 లు, జాతీయాదాయం ప్రాతిపదికపైకుటుంబపుసగటున కనీసవేతనం నెలకురూ.97లు. అయితే జాతీయాదాయమంతా పంపిణీలోకి రావడం లేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. పెట్టుబడి నిధులు ఏర్పరుచుకునేందుకు అందులో కొంత శాతం పోతుంది. అంటే ప్రస్తుత ఆర్థికాభివృద్ధి స్థాయిదృష్ట్యా కనీస వేతనం, జాతీయాదాయం ప్రాతిపదికపై నిర్ణయించిన కనీస వేతనంకంటే తక్కువ వుండాలి. తలసరి ఆదాయం స్థాయిని మించిన కనీస వేతనాన్ని విస్తృత ప్రాతిపదికపై దేశం యివ్వలేదు.

కార్మికుల రాష్ట్రీభీమా పథకం

హైదరాబాద్, జులై 7

కార్మికుల రాష్ట్రీభీమా పథకము క్రింద గడచిన మేనెలలో 2869మంది వర్కర్లు నమోదు చేయబడినారు.అస్పష్ట సదుపాయాలకు రు. 53906 60లు ప్రసూతి సదుపాయాలకు గాను రు. 6459.69 లు చెల్లించటమయింది. శాశ్వత దురవలకు సౌకర్యాలు సమకూర్చే పథకంక్రింద రు. 520.96 లు, ఆధారభూతులయినవారి సహాయ పథకం క్రింద రు. 262.69 లు చెల్లించటం జరిగింది.

1948 కార్మికుల రాష్ట్రీభీమాచట్టంలోని 4.5 భాగాలు ప్రస్తుతం హైద్రాబాదు విజయవాడ, ఏలూరు, గుంటూరు, మంగళగిరి, విశాఖపట్నం, నెల్లిమెర్ల, చిట్టివలస, వరంగల్లు, నిర్పూరు-కాగజ్‌నగర్‌లలో అమలు పెట్టబడుతూ వున్నాయి.

దశాంశ తూకాలు

హైదరాబాద్, జులై 7

విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు, కర్నూలు, వరంగల్లు, నిజామాబాదు, హైదరాబాదు జిల్లాలలోనూ, రాష్ట్రములో క్రమబద్ధం చేయబడినమార్కెట్లలోనూ 1-10-1960 తేదీ నుండి దశాంశ పద్ధతిని తప్ప తతిమ్మాతూకాలేవీ చెల్లవు. కాబట్టి వైప్రాంతాలలో ఏవయినా వస్తువులు సీలుచేసిన బంగీలలో అమ్మేటట్టయితే, కవరుమీద తూకం దశాంశ ప్రమాణాలలోనే తెలియజేయవలసిందిగా మాన్యుఫెక్చరర్లకు,వ్యాపారస్తులకు సూచించబడుతున్నది. అంతేగాక, అవసరమైతే దశాంశ తూకాలకుప్రస్తుతంఅమలులో వున్న సమానమయిన తూకాన్నికూడ తెలియవరచవచ్చు.

ప్రభుత్వం ఉద్యోగులతో సంప్రదింపులకు దిగాలి

శ్రీచంద్ర రాజేశ్వరరావు అభ్యర్థన

హైదరాబాద్, జులై 7

భారత ప్రభుత్వఉద్యోగులన్యాయమైన కోరికలను గురించి చర్చించి నిరాకరించి 20 లక్షల ఉద్యోగులు సమ్మెచేయు పరిస్థితులను కేంద్రప్రభుత్వం కల్పిస్తున్నదని భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్ర కౌన్సిల్ కార్యదర్శి శ్రీచండ్రరాజేశ్వరరావు నేడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని దేశాభివృద్ధి, ప్రజల శ్రేయస్సుదృష్ట్యా వారితో సంప్రదింపులకు సిద్ధపడాలని భారతప్రభుత్వాన్ని ఆయన అభ్యర్థించారు. ఒకవేళ సమ్మె జరిగితే అందు మూలముగ దేశానికి నష్టం. ప్రజలకు యిబ్బంది కలుగుతే అందుకు బాధ్యతంతా ప్రభుత్వమే వహించవలసి వుంటుందని శ్రీరాజేశ్వరరావుఅన్నారు.

క్యూబా పంచదార దిగుమతిలో అమెరికా కోత

వాషింగ్‌టన్, జులై 7

1961 మార్చి అఖరువరకు యునైటెడ్ స్టేట్సు దిగుమతిచేసుకునే పంచదారలో లక్షటన్నుల తగ్గించడానికి ఐసెన్‌హోవర్ ప్రభుత్వం నిర్ణయించినది.

డాక్టరు ఎన్‌క్రుమాకు పెకింగ్ ఆహ్వానం

హాంకాంగ్, జులై 7

ఘనా అధ్యక్షులు డాక్టర్ ఎన్‌క్రుమాను చైనాసందర్శించవలసినదిగా పెకింగ్ ప్రభుత్వము ఆహ్వానించినది. ఎన్‌క్రుమా ఎప్పుడు వెళ్ళేది ఇంకా తేదీ నిర్ణయంకాలేదు.

నేపాల్‌కు విదేశీ సహాయం

88 శాతం లభించగలదని అంచనా

ఖాట్మాండు, జులై 7

1961వ సంవత్సరపు నేపాల్ అభివృద్ధి బడ్జెటుకు 88 శాతం విదేశీ సహాయం లభించగలదని భావింపబడుచున్నది.

నేపాల్ ఆర్థిక మంత్రి జనరల్ సుబర్న శంషేర్ ఈ విషయాన్ని ప్రకటించారు. నిన్న నేపాల్ ప్రజాప్రతినిధుల సభలో రానున్న సంవత్సరపు నేపాల్ బడ్జెటును వీరు ప్రతిపాదించారు. నేపాల్ అభివృద్ధిని తీవ్రగతిన సాధించడానికి ఈ మేరకు సహాయాన్ని పొందడం అవసరమని వీరన్నారు.

టైన్‌స్టిన్‌లో ఇండోనీషియా విద్యార్థుల నిర్బంధం

జకార్తా, జులై 7

టైన్‌స్టిన్‌లోని ఒక ఇండోనీషియా విద్యార్థిని చైనా పోలీసులు అరెస్టు చేశారు. ఆ పట్టణంలోగల మిగతా ఇండోనీషియన్ విద్యార్థుల బయటికివెళ్ళకుండా నిరోధిస్తున్నారు.

ఇండోనీషియా విదేశాంగ శాఖ ఈ వ్యవహారాన్ని విచారించవలసినదిగా పెకింగ్‌లోని తన దౌత్య ప్రతినిధిని కోరినది.

గ్రామవైద్యుల శిక్షణ కోర్సు

హైదరాబాద్, జులై 7

గ్రామవైద్యులశిక్షణకోర్సుపాఠ్యప్రణాళికకు తుది రూపు ఇవ్వడానికి, గ్రామవైద్యుల శిక్షణ స్కీము క్రింద జరుపు వివిధ పరీక్షల వివరాల సిద్ధం చేయడానికి ఈనెల 9 నుండి 15 వరకు సేవాగ్రామంలోఅఖిలభారత గ్రామీణ ఆరోగ్య విద్వత్‌గోష్ఠి జరుగుతుంది.

ఆయుర్వేద బోర్డు అధ్యక్షులు డాక్టర్ ఎ. లక్ష్మీపతి ఈ గోష్ఠిలో పాల్గొనడానికి సేవాగ్రామ్ వెళ్ళారు.

ఫక్తూనిస్తాన్ సమస్య

సమితి ప్రధాన కార్యదర్శికి మెమొరాండం

కొత్తఢిల్లి, జులై 7

ఫక్తూనిస్తాన్ సమస్యను అవకాశ్యకతంగానే ఉంచే ఎడల వారి ఓరిమి సళించి నేడు అల్జీరియాలో వలె శాశ్వతంగా విప్లవ జ్వాలలు చెలరేగగలవని ఫక్తూన్‌ల సంఘం సమితి ప్రధాన కార్యదర్శికి అందచేసిన మెమొరాండంలో నివేదించుకొన్నది.

ఫక్తూనిస్తాన్ సమస్య రోజురోజుకూ తీవ్రమై ఇది ఒక అంతర్జాతీయ సమస్యగా రూపొందగలదని ఇందు హెచ్చరించబడినది. పాకిస్తాన్ ఈ ఉద్యమాన్ని తన ఇనుప పాదాలతో అణచ చూస్తున్నదని ఈ సమస్యను సమితి సభ్యుల దృష్టికి తీసుకొనివచ్చి తగు పరిష్కారాన్ని అన్వేషింప వలసినదిగా కోరనైనది.

అట్లాంటిక్‌లో అమెరికన్ నౌక ముంపు

లేక్‌హార్స్టు, జులై 7

అట్లాంటిక్ మహాసముద్రంలో గత బుధవారం నాడు అమెరికన్ నౌక మునిగి ఒకరు చనిపోయారు. ముగ్గురికి గాయాలు తగిలాయి దీనిలోగల 17 మంది జాడ తెలియడం లేదు.

శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయములో 10 వ తేదీ ఆదివారం సాయంత్రం 5-30 కు శ్రీ వాజపేయాజుల సుబ్బరాయుడు తెలుగు కవితామాధుర్యమునుగురించి ఉపన్యసించెదరు. వారు రచించిన నూటయేబదవ గ్రంథమైన ప్రసన్న భారతమునుంచి కొన్ని ఘట్టములు చదివెదరు.

డాక్టర్ దివాకర్ల వెంకటావధాని అధ్యక్షత వహిస్తారు.

9-7-60 శనివారం సాయంత్రము 6-30 గం.లకు జరుగుతుంది. ఉపన్యాస సభ శ్రీఆంధ్రరత్న దుగ్గిరాలగోపాల కృష్ణయ్యగారి ఉపదేశములు కొన్ని జ్ఞాపికలు అనుబంధంపై శ్రీగుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారు ప్రసంగిస్తారు.

18-7-60 సోమవారం సాయంత్రం 7 నుంచి ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖవారు మహాత్మగాంధి మొదలైన ఫిల్ముల్లు చూపించెదరు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

రు. 8 కోట్ల ఖర్చుతో మందుల ఫ్యాక్టరీ

సోవియట్ సహాయంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ముఖ్య మంత్రి వివరణ

హైద్రాబాదు, జులై 7

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు రాష్ట్ర శాసనసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ హైద్రాబాదునగరంలోని సనత్‌నగర్‌లో సోవియట్ ప్రభుత్వ సహాయంతో కేంద్ర ప్రభుత్వం ఒక మందుల కర్మాగారాన్ని నెలకొల్పుతున్నదని అన్నారు. ఆ ఫ్యాక్టరీకి మొత్తం రు. 8కోట్ల ఖర్చు కాగలదు.

శ్రీకాశిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తున్న ముఖ్యమంత్రి ఆ ఫ్యాక్టరీలో ఏటా 663 టన్నులమందుల్ని, 3495టన్నుల ఇంటర్మీడియట్లను ఉత్పత్తి చేయగలదన్నారు. దానిలో 3000 నుండి 4000 మందిని నియమించడం అవుతుంది. మంజీరా నదినుండి యీ ఫ్యాక్టరీకి నీటిసరఫరా ఏర్పాట్లు జరుగుతాయి.

ఇటీవల కొందరు సోవియట్ ఇంజినీర్లు ఆ స్థలానికివచ్చి ఆ ఫ్యాక్టరీకి సాంకేతికంగా ఉండే అవసరాలను గురించి పరిశీలించారని ఆయనన్నారు.

బొగ్గు కేటాయింపు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శ్రీ వేమయ్యప్రశ్నకు జవాబిస్తూ 1958-59లో రాష్ట్రానికి కేటాయించబడిన బొగ్గు 5,09,163 టన్నులనీ, ఈ సంవత్సరం అందిన బొగ్గు 4,08,720 టన్నులనీ అన్నారు. 1959-60లో కేటాయించిన బొగ్గుకోటా 5,44,820 టన్నులనీ, ఫిబ్రవరి వరకూ చేరిన మొత్తం 3,05,485 టన్నులనీ ఆయన అన్నారు.

కాలరీలో సమ్మెలు, ఖాళీ వేగన్ల కొరత, రైల్వే బ్లాకింగ్ అవరోధాలు, కాలరీలలో ఉత్పత్తి తగ్గుదల, మంచి గ్రేడ్ బొగ్గు ఉక్కు ఫ్యాక్టరీలకు తరలించ బడటం లాటి కారణాల వలన యీ రాష్ట్రానికి కేటాయించ బడిన మొత్తంకోటా వినియోగించుకోడానికి వీలులేకపోయిందనిఆయనన్నారు.

బొగ్గు ఎగుమతి

1956-59లో యీ రాష్ట్రంనుండి మద్రాసుకు 340,099 టన్నులు,మయిసూరుకు 69,926 టన్నులు, బొంబాయికి 61,018 టన్నులు ఎగుమతి అయిందని ముఖ్యమంత్రి అన్నారు. 1959-60లో యీ మూడు రాష్ట్రాలకూ వరసగా, 3,37,002 టన్నులు, 64,328 టన్నులు, 77,563 టన్నులు ఎగుమతిఅయింది.

మురికివేటల నిర్మూలన

ముఖ్యమంత్రి శ్రీ పోతులగున్నయ్య ప్రశ్నకు జవాబిస్తూ విశాఖపట్నంలో మురికివేటల నిర్మూలనకు ప్రభుత్వము ఒక పథకాన్ని రూపొందించినదనీ, 1961 ఏప్రిల్ 1 నాటికి ఆపథకంపూర్తవుతుందనీ రు. 2,07,900 ఖర్చవుతుందనీ అన్నారు.

అనంతపురంలో కరువు

ఉపముఖ్యమంత్రి శ్రీ కొండావెంకటరంగారెడ్డి శ్రీ సందా నారాయణప్ప ప్రశ్నకు జవాబిస్తూ అనంతపురం జిల్లాలో 1959 సంవత్సరాంతంలో పంటలు దెబ్బతిన్న విషయమై ఆయా గ్రామాలలో శిస్తు రిమిషన్ వాణిజ్యపంటల పన్ను రిమిషన్ తక్కావీలుబాల సేకరణ నిలుపుదల వంటి చర్యలు గయికొనబడినాయన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు

పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ పోచంపాడు ప్రాజెక్టు సాంకేతిక దర్యాప్తు పూర్తయిందన్నారు. రోడ్లనిర్మాణం, శిబిర నిర్మాణాలవంటి ప్రారంభ పనులు మొదలయినవన్నారు. సకాలంలో భారత ప్రభుత్వ ఆమోదంలభిస్తే దీన్ని ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనే చేర్చాలని సంకల్పించబడుతున్నది.

నాగార్జున సాగరు డాం

తెలంగాణ సెక్యూరిటీలను ఉపయోగించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని సత్వర పర్చరాదా అని మరోసభ్యుడు ప్రశ్నించగా ఆ సెక్యూరిటీలను యీ ప్రాజెక్టుకు వినియోగించరాదన్నారు. అది ఒక తెలంగాణ పథకానికే వినియోగించబడాలి. నాగార్జునసాగర్ విషయమై రాష్ట్రప్రభుత్వం కేంద్ర సహాయాన్ని అర్థిస్తుంది.

విదేశాలలో చదివే విద్యార్థులకు స్కాలరుషిప్పులు

విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రశ్నకుజవాబిస్తూ ఐరోపా, అమెరికా, ఇతర ఆసియా దేశాలలో ఉన్నతవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్పులిచ్చే అవకాశము లేదన్నారు. 1956 నవంబర్ 1వ తేదీ ముందే విదేశాలకు వెళ్ళినవారి నిమిత్తం 1960-61బడ్జెట్‌లో రు.21,0000 కేటాయించ బడినదన్నారు.

జాతీయోద్యమ సారథులు

విద్యామంత్రి శ్రీవావిలాలగోపాలకృష్ణయ్య ప్రశ్నకు జవాబిస్తూ జాతీయోద్యమంలో పాల్గొన్నవారి జీవిత చరిత్రల్ని తయారుచేయుమని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాన్ని కోరినదనీ, కాని అది తయారు చేయబడలేదనీ అన్నారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచనా సంఘంలో ఈ అంశం పరిశీ

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందమును యోగ్యతను సంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారి తో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్ఛను,ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశమువల్ల లాభముపొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుర్షీద్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్,పబ్లిక్ గార్డెన్ రోడ్
హైదరాబాదు.

అమ్మకం ప్రకటన

రాజూరా సబ్‌డివిజన్‌లో గల స్టాండింగ్‌కోప్స్ మరియు కొద్ది పాటి అడవి పుత్పత్తులను 1960 ఆగస్టు 8 తేదీనుండి 13 తేదీ వరకు ఏరోజునైన చాందా వద్ద బహిరంగ వేలములో అమ్మబడును. కొనదలచినవారు అమ్మకపు జహిర్‌నామ మరియు ఇతర వివరములకొఱకు సబ్‌డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, రాజూరా సబ్‌డివిజన్ రాజూరా (మానిక్‌ఘర్) మహారాష్ట్రా స్టేట్ అడ్రసుతో సంప్రదించవలెను.

సబ్‌డివిజనల్ ఫారెస్టుఆఫీసర్
రాజూరా సబ్‌డివిజన్.

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జూలై 7
(పల్లా ఒక్కంటికి 120 పౌండ్లు)

దొడ్డు బియ్యం	59-8-0 62-12-0
సాంబర్లు పా॥	63-0-0 66-0-0
కొత్తసాంబర్లు	73-0-0 78-8-0
మూకలు	36-0-0 47-0-0
వరంగల్ సాం. పా॥	
కందులుపెద్దవి కొ॥	51-0-0 55-0-0
కందులుచిన్నవి కొ॥	46-0-0 48-8-0
మినుములు	55-0-0 57-0-0
సెనగలు	49-0-0 49-12-0
బెల్లం	52-0-0 60-0-0
పెసళ్ళు కొ॥	49-8-0 55-0-0
తెల్లజొన్నలు	50-0-0 52-8-0
పచ్చజొన్నలు	47-0-0 48-12-0
మిరపకాయలు	280-0-0 285-0-0
పసుపు	125-0-0 128-0-0
ఉల్లిగడ్డ కొ॥	11-0-0 14-12-0
చింతపండు కొ॥	85-0-0 120-0-0
నల్లవులువలు	39-0-0 40-8-0
తెల్లనువ్వులు	130-0-0 140-0-0
నద్దలు	44-0-0 45-8-0
పెద్ద కందిపప్పు	76-0-0 78-0-0
చిన్న కందిపప్పు	65-0-0 68-0-0
సెనగపప్పు	59-0-0 60-0-0
పెసరపప్పు	72-0-0 72-8-0
మినుప పప్పు	73-0-0 75-0-0
ఆముదాలు	75-8-0 78-0-0
లంకపిండి	51-8-0 52-8-0
ఇలాతికాయ చి॥	68-0-0 72-0-0
యెర్రనువ్వులు	115-0-0 120-0-0
యెర్రజొన్నలు	53-0-0 54-8-0
(12 పౌర్ల మణుగు)	
అల్లం	9-0-0 10-8-0
యెల్లిగడ్డ	5-0-0 7-0-0
పల్కునూనె	21-0-0 21-2-0
ఆలుగడ్డ	4-0-0 4-8-0
(16 పౌర్ల మణుగు)	
ధనియాలు	16-8-0 18-0-0
బన్సిగోధుమలు	
కుస్మలు	

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము.గిట్టిన సరుకులు పంపవచ్చును;తెప్పించుకోవచ్చును.

తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వ స్కూలర్ షిప్పుల మంజూరీ

హైద్రాబాద్, జులై 7

ఈ క్రింద పేర్కొనబడిన స్కాలర్ షిప్పులను కొత్తగా పొందడానికిగానీ లేదా వీటి కొనసాగింపుకుగాని విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయంలో దరఖాస్తులు దాఖలు చేయడానికి 1960 సెప్టెంబరు 15 వ తేదీ చివరి రోజు అని విద్యార్థుల సమాచారార్థం తెలియజేయడమవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతంలోని పరిగణింపబడిన విద్యాసంస్థలలో అంటే సెకండరీ పాఠశాలలలోనూ, ఆర్ట్సు మరిన్నీ వృత్తి కళాశాలలలోను చదువుతున్నట్టి నిమ్నజాతులకు చెందని ముల్కీ విద్యార్థులు మాత్రమే ఈ స్కాలర్ షిప్పులు పొందడానికి అర్హులు. దరఖాస్తుదార్లు దిగువ పేర్కొన్న సూచనలను కచ్చితంగా పాటించడం అవసరం:-

రియాయతీ స్కాలర్ షిప్పులు

హైద్రాబాదు నగరం, సికింద్రాబాదు. బొలారంలలోని పాఠశాలలలోనూ, హైదరాబాదు జిల్లాలోని పాఠశాలలలోను చదువుతున్న విద్యార్థులు, రియాయతీ స్కాలర్ షిప్పుల కొరకు పెట్టుకునే దరఖాస్తులను సక్రమంగా పూరించి ఆయా విద్యా సంస్థల అధిపతులవద్ద దాఖలు చేయవలెను. వారు, వాటిని నిర్ణీత గడువు లోపుగా పూర్తి వివరాలతో విద్యాశాఖ డైరెక్టరుకు అందజేస్తారు. ఇదే ప్రకారం తెలంగాణా జిల్లాలలోని విద్యా సంస్థ- (కళాశాలలతో సహా)- లలో విద్యాభ్యాసం చేస్తున్న వారు తమ దరఖాస్తులను తమతమ విద్యా సంస్థల అధిపతులకు దాఖలు చేయవలెను. ఇట్లా దాఖలయిన దరఖాస్తులను ఆయా విద్యా సంస్థల అధిపతులు తమకు సంబంధించిన జిల్లా విద్యాశాఖాధికారికి పంపుతారు.

సెకండరీ పాఠశాలలలో 9 లేక ఆపై తరగతులలోనూ, కళాశాలలోనూ, సాంకేతిక శిక్షణ సంస్థలలోను చదువుతున్న బీదవారు, అనాథులు, అర్హులైన విద్యార్థులందరూ ఈ స్కాలర్ షిప్పులను కోరుతూ దరఖాస్తులు పెట్టుకోవచ్చును. ఇందుకు ఉద్దేశింపబడిన దరఖాస్తుఫారము తెల్లగా "కొత్తగా రియాయతీ స్కాలర్ షిప్పు పొందుటకు దరఖాస్తు" అను హెడ్డింగుతో వుంటుంది. జిల్లాలలోని విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులు అక్కడ వారికి లభించే ఫారములను ఉపయోగించవచ్చును. క్రిందటి సంవత్సరం రియాయతీ స్కాలర్ షిప్పులు పొందిన వారు మాత్రమే ఈ ఏడాది వాటి కొనసాగింపుకై దరఖాస్తులు పెట్టవలెను. ఇందునిమిత్తం ఉద్దేశింపబడిన దరఖాస్తు ఫారములు గోధుమ వర్ణములో "రియాయతీ స్కాలర్ షిప్పుల కొనసాగింపుకు దరఖాస్తు" అను హెడ్డింగుతో వుంటాయి. విద్యార్థి పాఠశాల మార్చిన పక్షంలో లోగడ అతడు చదివిన పాఠశాలను పేర్కొనవలెను.

ప్రభుత్వోద్యోగుల పిల్లలకు స్కాలరు షిప్పులు

హైద్రాబాదు నగరం, సికింద్రాబాదు, బొలారంలలోని పాఠశాలలు, కళాశాలలలోనూ, తెలంగాణా జిల్లాలలోని పాఠశాలలు, కళాశాలలలోనూ విద్యాభ్యాసం చేస్తున్న వారందరూ ఒకవేళ వారి తండ్రిగానీ, తల్లిగానీ ప్రభుత్వోద్యోగంలో వుండగా చనిపోయినట్లయితే ఈ స్కాలర్ షిప్పులకు నిర్ణీత ఫారములలో దరఖాస్తులు పెట్టుకోవచ్చును. మరణించిన ఉద్యోగి పనిచేసిన కార్యాలయాధిపతి వద్దనుంచి ఆ ఉద్యోగి హోదా, గ్రేడు, అతడు మరణించిన తేదీకి సంబంధించిన వివరాలను తెలుపు సర్టిఫికెటు తీసుకొని దానిని దరఖాస్తుతో జోడించవలెను. ఈ సర్టిఫికెటు లేకుండా దరఖాస్తులు స్వీకరించబడవు. ఇందుకోరకు ఉద్దేశింపబడిన దరఖాస్తు ఫారములు తెల్లగా పై హెడ్డింగుతో వుంటాయి. హైదరాబాదు నగరం, సికింద్రాబాదు, బొలారంల విద్యార్థులు ఈ ఫారములను ఆయా పాఠశాలలనుంచి పొందవచ్చును. జిల్లాల విద్యార్థులు మాత్రం అక్కడ లభించు రియాయతీ స్కాలర్ షిప్పులకై ఉద్దేశింపబడిన ఫారములను ఉపయోగించవచ్చు, అయితే హెడ్డింగును మాత్రం తగు విధంగా మార్చవలెను.

క్రిందటి సంవత్సరం ఈ స్కాలర్ షిప్పులు లభించిన విద్యార్థులు యీ ఏడాది వాటి కొనసాగింపుకు నిర్ణీత ఫారములలో దరఖాస్తులు పెట్టుకొనవలెను. ఇందుకు సంబంధించిన ఫారములు గోధుమ రంగులో "ఉద్యోగములో వుండగా మరణించిన ప్రభుత్వోద్యోగుల పిల్లలకు స్కాలర్ షిప్పు ఫారము"- అను హెడ్డింగుతో వుంటాయి. స్కాలర్ షిప్పు కొనసాగింపుకై ఇవ్వబడే దరఖాస్తులతో కార్యాలయాధికారి సర్టిఫికెటును జతపరచనవసరంలేదు. జిల్లాల విద్యార్థులు తమ ప్రాంతంలో లభిస్తున్న ఫారములనే ఉపయోగ పరచవచ్చు. విద్యార్థి పాఠశాల మార్చిన పక్షంలో అతడు ఏ పాఠశాలలో చదువుతున్నప్పుడు స్కాలర్ షిప్పు లభించింది పేర్కొనవలెను.

రష్యాకన్న చైనాయే అధిక యుద్ధోన్మాది

అమెరికా అధ్యక్షుడు ఐక్ రిమార్క్

వాషింగ్టన్, జులై 7

రష్యాకన్న చైనాయే ఎక్కువ యుద్ధోన్మాదిగా, కజ్జాకోరుగా కనిపిస్తున్నదని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవరు అన్నాడు.

కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం కాపిటలిస్టులతో యుద్ధం తప్పనిసరి అని భావిస్తున్నదనీ, రష్యా మాత్రం సహజీవన దృక్పథం చూపుతున్నదనీ అయితే వ్యత్యాసం దృష్ట్యా అమెరికా విధానమేమిటని నిన్న ఒక విలేఖరి ప్రశ్నించగా ఐక్ పైమాట అన్నాడు.

ఈ మధ్య కృశ్చేవ్ అమెరికా అధ్యక్ష ఎన్నిక వ్యవహారాన్ని గూర్చి విసుర్లువిసురుతున్నందుకు ఐక్ విమర్శించాడు. రిపబ్లికన్లుగాని డెమోక్రాట్లుగాని కృశ్చేవ్ సలహాను సహాయాన్ని ఏమాత్రం కోరడం లేదన్నాడు.

నిరాయుధీకరణ చర్చలు ఆశాజనకంగా లేకున్నప్పటికీ వాటికై ప్రయత్నించడం అవసరమనీ అమెరికా యీ సమస్యపై రష్యాతో చర్చలకు ఎప్పుడూ సిద్ధమేననీ కూడా ఐక్ అన్నాడు. అమెరికాకు ఎన్నికయ్యే కొత్త అధ్యక్షునికి ఎన్నిక దినం నవంబరు 8 నుండి పదవీ స్వీకార దినం జనవరి 20 వరకు జరిగే సంఘటనలు సమాచారమంతా తాను సిద్ధపరిచి వివరించగలనన్నాడు కూడా.

క్యూబా ప్రశ్నలతో అమెరికాకు వైరుధ్యమేమీలేదని ఆయన ప్రస్తావించాడు. క్యూబా పంచదార ఎగుమతులను తగిస్తూ అమెరికా బిల్లు నేడే తనకు చేరిందనీ దాని విషయం రేపో మాపో ప్రకటిస్తాననీ అన్నాడు. క్యూబాలో రష్యా జలాంతర్గామి స్థావరం ఒకటి ఏర్పాటు కావచ్చునని కూడా ఐక్ అన్నాడు.

పోలీస్ విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

రు. 2వేల మేరకు పంపకం

హైద్రాబాద్, జులై 7

పోలీస్ సిబ్బంది కుటుంబ సంక్షేమ సంఘ అధ్యక్షురాలు శ్రీమతి ఎ. కె. కె. నంబియార్ పోలీసు ఉద్యోగుల పిల్లలకు రు. 2 వేల స్కాలర్ షిప్‌ల పంచిపెట్టినది. 77 మంది విద్యార్థులు వర్తమాన విద్యా సంవత్సరానికయి ఈ సహాయాన్ని పొందారు. హైస్కూళ్లు కళాశాలల్లో చదివే పోలీసువారి విద్యార్థులకు ఈ సహాయం ఇవ్వబడుతున్నది. రు. 15 నుండి 75వరకు ప్రతివిద్యార్థి సహాయాన్ని పొందాడు. గత సంవత్సరం రు. 6వేల వరకు స్కాలర్ షిప్‌లు పంచబడినవి.

ఉస్మానియా పట్టభద్రుల సంఘ 28వ వార్షికోత్సవం

హైద్రాబాద్, జులై 7

ఈనెల ఆఖరు వారంలో ఉస్మానియా పట్టభద్రుల సంఘ 28వ వార్షిక సభకు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభోత్సవం చేస్తారు. ఈ వార్షికసభ సందర్భంలో ఏర్పాటు చేయబడే ఆంధ్రప్రదేశ్ రచయితల పుస్తకాలు ఇతర ప్రచురణల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేయవలసినదిగా రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ కోరబడవచ్చును. 1960 మార్చిఏప్రిల్ నెలల్లో జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ వివిధ పరీక్షలందు ప్రథములుగా ఉత్తీర్ణులయిన వారికి బహుమతుల పంచిపెట్టవలసినదిగా రాష్ట్రపతి కోరబడగలరు.

కార్మిక సంఘాల నమోదు

హైద్రాబాదు, జులై 7

చేతి ఆముదపు రాట్నాల కార్మిక సంఘం, భువనగిరి గంజ్, భువనగిరి. నల్లొండజిల్లా, కార్మికసంఘాల చట్టం క్రింద నమోదు చేయబడినది. ఈ సంఘం అధ్యక్షుడు, కార్యదర్శులుగా శ్రీయుతులు బైమి మల్లయ్య, డి. అప్పారావుగారలువ్యవహరిస్తున్నారు

ఇబ్రహీంపట్నం మునిసిపల్ కార్మిక సంఘం, ఇబ్రహీంపట్నం, హైదరాబాదు జిల్లా పైచట్టంక్రింద నమోదు చేయబడినది. ఈ సంఘం అధ్యక్షుడుగా శ్రీ బండారి ఇబ్రహీం, కార్యదర్శిగా శ్రీ కె. కోటప్పగారలు వ్యవహరిస్తున్నారు.

ఆగ్నేయ ఆసియాలో స్వామి రంగనాథానంద పర్యటన

న్యూఢిల్లీ, జులై 7

న్యూఢిల్లీలోని రామకృష్ణమిషన్ కార్యదర్శి స్వామి రంగనాథానంద ఆగ్నేయ ఆసియా దేశాలు కొన్నిటిలో పర్యటించి ఉపన్యాసాలు ఇచ్చేందుకు జులై 11 న మద్రాసు నుంచి సింగపూర్‌కు బయలు దేరుతారు. రామకృష్ణ మిషన్ వారి పనుపున ఆయన ఈ పర్యటన జరుపుతున్నారు. కేంద్ర వైజ్ఞానికపరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ ఇందుకు అయే వ్యయాన్ని భరిస్తుంది.

సింగపూర్, ఇండోనీషియా, మలయా, థాయిలాండ్, లావోస్, కాంబోడియా, దక్షిణ వీత్నాం, బర్మాలలో స్వామి రంగనాథానంద ఉపన్యాసాలు ఇస్తారు.

స్వామి రంగనాథానంద ఇంతకు పూర్వం ఇలాగే 1958 లో జపాను ఫిజీ దీవులలో పర్యటించి ఉపన్యాసాలు ఇచ్చారు.

హిందుపురంలో చెరకు కేంద్రం

హైద్రాబాద్, జులై 7

హిందుపురంలో చెరకు డెమానిస్ట్రేషన్ ఫార్మ్ స్థాపనకు సంబంధించిన పథకాన్ని, ఏప్రిల్ 1 వ తేదీ లగాయతు 1961 మార్చి 31 వ తేదీవరకు అంటే ఒక సంవత్సరంపాటు కొనసాగించడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరీ ఇచ్చింది. ఇందు నిమిత్తం ఆఫీసు ఖర్చులు, సేద్యపు ఖర్చుల క్రింద రు. 31,088 లకు మించని వ్యయం కూడా మంజూరు చేయబడినది.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
శనివారం జులై 9

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 బాలానందం, 9-00 పత్రికా సార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1-30 జి శ్రీహరి, బృందం: భజన్, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయసంగీత్, 2-10 ఉ-వా, 2-20 బొమ్మరిల్లు (విజయవాడనుండి రిలే), 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి", 7-00 తె-వా, 7-15 సంస్కృత కవిమాలా ప్రసంగము (హిందీ), 7-30విజయవాడవలె,7-40 శాయిర్ కీ జబాన్ సే స్వీయకవిత (ఉర్దూ), 7-50 క్రీడల ఉత్తరాలకు జవాబులు 8-00 ఆంగ్లంలో ప్రసంగము, 8-15 శాస్త్రీయ సంగీత్, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 విరామ సంగీతం, 8-45 నేటి ప్రసంగము, 8-55 విరామ సంగీతము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా. 9-30 గజానన్ రావు జోషి (ఢిల్లీనుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42 02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎవలె, 9-00 ప్రసారసమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2-20 హైద్రాబాద్ ఎ వలె, 3-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥6-00 హైద్రాబాద్ ఎవలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-40 జి. శ్రీహరి, బృందం: భజన్, 7-50 హైద్రాబాద్ ఎ వలె, 9-15 కాంతం కాశీయాత్రి రూపకము రచన: మునిమాణిక్యంనరసింహారావు, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-03 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 టి.ఎల్. ప్రసూనాంబ, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాద్ నుండి రిలే), 1-00 "వనితావాణి" 1-30 సుగమ్ సంగీత్, 1-50 తె-వా, 2-00 పిల్లలకు సంగీత శిక్షణ, చిలకపలుకులు, 2-20 బొమ్మరిల్లు, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రస్తుత విశేషం ప్రసంగము, 7-40 ఫిల్ము సంగీతం, 8-00 టి.ఎల్. ప్రసూనాంబ, 8-30 (ఢిల్లీ నుండిరిలే), 8-40 లలిత సంగీతం, 9-00 ఆం-వా, 9-15 హైద్రాబాద్ వి.వలె,9-30గజానన్ రావు జోషి (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బర్మా-చైనా సరిహద్దు సంప్రతింపులు

ప్రథమదశపూర్తి, 22 వ తేదీన పెకింగ్‌లో తిరిగి చర్చలు

రంగూన్, జులై 7

పరస్పర సంతృప్తికర వాతావరణములో బర్మా-చైనా సరిహద్దు సంప్రదింపులలో తొలిదశ పూర్తి అయినది. త్వరలో ఉభయదేశాలమధ్య సరిహద్దు ఒప్పందం జరుగగలదని భావింపబడుచున్నది.

సరిహద్దు సంప్రదింపులలో తొలిదశను పూర్తి చేసుకొన్న తర్వాత చైనా బర్మా ప్రతినిధివర్గాలు బర్మాప్రధాని ఉనును కలిశాయి.

పెకింగులో ఈనెల 22 న సరిహద్దు సంప్రతింపులు జరుగుతవి. అక్టోబర్‌లో ఉను పెకింగ్‌కు వెళ్ళేముందు ఉభయదేశాలమధ్య సరిహద్దు ఒప్పందము జరుగగలదని భావింపబడుచున్నది.

ప్రణాళిక శాఖామంత్రి శ్రీపిడతల రంగారెడ్డి, జులై 9వ తేదీ రాత్రి బయలుదేరి ద్రోణాచలం వెడుతారు. అక్కడనుండి అనంతపురం గుత్తి పర్యటించి జులై 11వ తేదీ ఉదయం హైదరాబాదు చేరుతారు.

10 వ సంయుక్త వారము
జగపతి పిక్చర్స్ వారి
అన్నపూర్ణ
కమల్ చిత్రా రాజరాజేశ్వరి
హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥
చిత్రా టాకీసులో జులై 10 నేటి అర్ధరాత్రి 1-0 గం॥ ప్రత్యేక ఆట.
(Nima) శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

11 వ దిగ్విజయ సంయుక్తవారం
ఫిల్మాలయా అండ్ ఎస్. ముఖర్జీ వారి
లాజిన్ సిమ్లా
తా: జాయ్‌ముఖర్జీ, సాధన, అజ్రా, కిషోర్ సాహు, శోభన్ సమర్థ్.
దర్శకత్వం: ఆర్. కె. నయ్యర్. సంగీతం: ఇఖ్‌బాల్ ఖురేషి.
పాలెస్ హైద్రాబాదు
ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(Trupix) చిత్రకళా పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారము
తిరుమల పిక్చర్స్ వారి
సమాజం
తా॥ రాజసులోచన, గిరిజ, జగ్గయ్య, రేలంగి,
సాగర్ - హైద్రాబాద్.
ఆటప్రారంభమునకు గంటపూర్వం రు. 3/-, 2-50, రు. 2-00 తగగతులకు అడ్వాన్సు బుకింగ్.
రాజేశ్వర్ - సికింద్రాబాద్.
ఆటలు: 2-00, 6-00, 9-30 గం॥
రాజేశ్వర్‌లోమాత్రము ఆదివారం 5 ఆటలు: ఉ॥ 10-00, సా॥ 2-00, 6-00 మరియు 9-45 రాత్రి 1-30 గం॥
సోమవారం 4 ఆటలు: ఉ॥ 10-00, సా॥ 2-00, 6-00 మరియు 9-45 గం॥
(Trupix) ఛమ్రియా విడుదల.

6 వ మహత్తర వారం
మోడరన్ థియేటరు వారి
అన్నా చెల్లెలు
సెలెక్టు - బొల్లారం.
ఆటలు: 3-0, 6-00 మరియు 9-30 గం॥
మరియు లక్ష్మి- వరంగల్. తీరందాజ్- కరీంనగర్.
తదుపరి మార్పు:- భారత్- మహబూబ్‌నగర్.
(Nima) —పూర్ణా రిలీజ్.

5 వ సంయుక్త వారము
అలంకార్ చిత్రా సమర్పించు
సర్‌హద్
తా: దేవానంద్, సుచిత్రాసేన్, రాగిణి, అన్వర్, సజ్జన్,
అశోక్ హైద్రాబాద్.
ప్యారడైజ్ (పర్‌కండిషన్‌డ్) సికింద్రాబాద్.
3 ఆటలు: 3-00, 6-15, 9-45 గం॥
మహాకాళి జాతర సందర్భమున ప్యారడైజ్‌టాకీసులో మాత్రము ఆదివారం 5 ఆటలు: 10-30, 3-00, 6-15, 9-45 మరియు రాత్రి 1-15 గం॥
సోమవారం 4 ఆటలు: 10-30, 3-00, 6-15 మరియు 9-45 గం॥
(Trupix) చిత్రకళాపిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం
కమల్ అమ్రోహిస్
దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి

తా॥ మీనాకుమారి, రాజ్‌కుమార్, నాదిర, ఓంప్రకాశ్.
రాయల్ హైద్రాబాద్. నేడు 3 ఆటలు: 3-15, 6-15 మరియు 9-30.
మినర్వా సికింద్రాబాద్. నేడు 3 ఆటలు: 3-15, 6-15 మరియు 9-30.
(Trupix) —శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

సదరన్ రోడ్‌వేస్
పార్సెల్ సర్వీస్ ఎంతైనా
నమ్మదగినది"





చరిత్ర

సదరన్ రోడ్‌వేస్ పార్సెల్ సర్వీస్‌ద్వారా మీ సరకులను పంపిస్తే వాటి భద్రతను గూర్చి మీరు చింతపడనవసరములేదు. దారిలో దొంగిలించకుండా, ప్రతీలారీ స్టేషనునుండి బయలుదేరేముందు గట్టిగా తాళం వేయబడును. ఇక రవాణాలో మీ సరకులు దెబ్బతింటాయనే భయంలేదు. ఎందుకంటే నిరపాయకరమైన ఒకే పేగంలో సదా లారీ నడపబడుతుంది. సరకులను ఎత్తడం దించడం ప్రత్యేకశిక్షణనుపొందిన సిబ్బంది అదనపుమెళకువలతో నిర్వహిస్తారు.

టి.వి.ఎస్. సదరన్ రోడ్‌వేస్ పార్సెల్ సర్వీస్ ఈ సదుపాయాలను కలుగజేస్తుంది:

* లారీలు రైలు షెడ్యూలు అనుసరించును
* సరకులు ఒక బట్వాడా అడ్డాలను మీ సరకులను ఆయా కార్యాలయాలలో 367 స్టేషనులలో గల కార్యాలయాలలో దించవచ్చును.
* దినసరి 19,254 మైళ్ల దూరము 57 మార్గాలలో 111 లారీలు నడుస్తున్నాయంటే అది విశాలంగా విస్తరించుచున్నదన్నమాట.
* మీకు కావలసినప్పుడు బండిని ఏర్పాటు చేసుకోవచ్చు.

సదరన్ రోడ్‌వేస్ దక్షిణ ఇండియాలో బృహత్తర మార్గజాలము

మీ పార్సెలును చంటి బిడ్డలా చూచుకుంటాం



TVS

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్, మధురై
(టి.వి.ఎస్ గ్రూపు)

12 వ సంయుక్త వారము
గురుదత్ వారి
చౌధ్వీకా చాంద్
తా॥ గురుదత్, వహీదా రెహమాన్, జానీవాకర్.
దర్శకత్వం: ఎమ్. సాదిక్. సంగీతం: ర వి.
ప్రభాత్ హైద్రాబాదు. అలంకార్ సికింద్రాబాదు.
ఆటలు: 3-15, 6-30, 9-30 గం॥ ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
మహంకాళి జాతర సందర్భమున అలంకార్‌లో ఆదివారం 5 ఆటలు:
ఉ॥ 11-00 గం॥ 3-30, 6-30, 9-30 అర్ధరాత్రి 1-15 గం॥
సోమవారం 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(Trupix) — జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

నేడే మ॥ 12-30 గం॥ గొప్ప విడుదల
ప్రతి కుటుంబము తప్పక చూచి ఆనందించవలసిన చిత్రము!
వ్యక్తిజీవితమును హృదయవిచారకముగా చిత్రించిన ఉత్తమగాథ!
సూపర్ పిక్చర్స్
బారూద్
★ నిర్మాత & దర్శకుడు: ఆస్వీ.
:తారాగణం:
* షేక్ ముక్తార్
* కుమ్ కుమ్
* హనీఫ్ రాని
* హీరాలాల్
* ముక్రి
మరియు నూతన నటుడు
* సుధీర్
★ సంగీతం: ఖయ్యాం. ★

జమ్ అమ్ద్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.
శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(Nima) —రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

భారతీయ కన్యాలోకం సమర్పించే
కోర్కెల పత్రం పై
మీ అంతరాత్మ పలికేరోజు
నేడే
★
రావల్ ఫిలిమ్స్
కాలేజ్ గర్ల్
★

తారాగణం:
వైజయంతీమాల, షమ్మీకపూర్, పూర్ణిమ, తబస్సుమ్, రాజ్ మెహరా, ఓంప్రకాశ్.
దర్శకత్వం: టి. ప్రకాశరావు. సంగీతం: శంకర్ జైకిషన్.
దిల్ షాద్ & అజంతా
శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30
అజంతాలో ఆదివారంనాడు రాత్రి 1-00 గం॥ ప్రత్యేక ఆట గలదు.
మీ సీటును ముందుగా రిజర్వు చేసుకోండి.
(Nima) —ఫిల్మ్ చూడు విడుదల.

నగర వార్తలు

నగరంలో పాలసరఫరా

పుష్టికరమైన, శుభ్రమైన పాలను సరఫరాచేయు నమోనా పథకంక్రింద యంత్రాగారాన్ని ఏర్పాటుచేయుట దాదాపు పూర్తి అగుచున్నది. దీని నిర్మాణం పూర్తికాగానే హైద్రాబాద్‌లోని వివిధ పాలకేంద్రాలలో 1960 ఆగస్టు 1 వతేదీనుండి పశు సంవర్ధక శాఖవారికి పాల సరఫరాచేయుటకు నిలగును. శుభ్రపరచిన పాలను కోరువారు తాము రోజుకు ఎన్ని శేర్లపాలు డిపార్టుమెంటు బూత్‌లవద్ద తీసికొనదలచినది తెలుపుతూ, హిమాయత్ నగర్, అఫజల్ మంజిల్‌లోని పశు సంవర్ధకశాఖ పాడి అభివృద్ధి అధికారికి తెలిపిన వారు పాలను సరఫరా చేయగలరు.

ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశాలు

ఆటగాండ్లకు ఇతర కళాకారులకు దరఖాస్తుఫారాలు ఇంజనీరింగు కళాశాల కార్యాలయంలో తక్షణము లభ్యమవుతున్నాయని ఆకళాశాల ప్రిన్సిపాల్ ప్రకటిస్తున్నారు. దరఖాస్తులు జులై 11 వ తేదీ నాటికి అందజేయాలి.

ప్రి-ఇంజనీరింగ్, ప్రి-టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాలు

ప్రి-ఇంజనీరింగ్, ప్రి-టెక్నాలజీ కోర్సులలోవున్న మొత్తం సీట్లలో 3 శాతం (మొత్తం 08) సీట్లు ఆటలలోనూ సంగీతం, పెయింటింగ్, శిల్పం, నృత్యం నాటకాల లాంటి లలితకళలలోనూ, ఇంకా ఇతర ప్రత్యేక ప్రాముఖ్యతతో కూడుకున్న కార్యకలాపాలలో విశేషమైన ప్రతిభగల విద్యార్థులకు కేటాయించబడ్డాయని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రకటిస్తున్నారు. అలాంటి అభ్యర్థులు ఇంతకు ముందుపే గడువులోపల దరఖాస్తులు పెట్టుకున్నట్టయితే మళ్ళీ కొత్తగా నిర్ణీత దరఖాస్తులలో ప్రిన్సిపాల్‌కు అప్లయి చేయవలసిందిగా కోరబడుతున్నారు. ధరఖాస్తుఫారాలు కళాశాల కార్యాలయంనుండి 25 న. పై. చెల్లించి పొందవచ్చు దరఖాస్తులు ప్రిన్సిపాలుకు చేరటానికి గడువు తేదీ 11-7-1960.

తూకాలు, కొలమానాల చట్టంక్రింద జరిమానా

1956ఫస్లీ హైదరాబాదుతూకాలు, కొలమానాల చట్టం ఉల్లంఘించినందుకు కరీంనగరంజిల్లా కోదుట్ల కిరణా వర్తక దారుడు శ్రీఎల్లంకి రాజయ్యకు జగత్యాల మున్సిఫ్ మాజిస్ట్రేటు 25-6-1960తేదీన రు.25లు జరిమానా విధించారు.

కబుతర్ ఖానా మండల కాంగ్రెసు కమిటి

గత ఆదివారము శ్రీ విశ్వేశ్వర మందిరములో శ్రీ రామ్ ప్రసాద్ అధ్యక్షతలో కబుతర్ ఖానా మండల కాంగ్రెసు కమిటి జనరల్ బాడి మీటింగ్ జరిగింది. గ్రంథాలయము మందిరము కమిటీకి ఈ దిగువ సభ్యులు ఎన్నికైనారు:

రామ్‌ప్రసాద్ అధ్యక్షుడు, వి. బాల్ రెడ్డి ఉపాధ్యక్షుడు, యం. సత్యయ్య కార్యదర్శి, చిల్కూరిస్వామి ఉపకార్యదర్శి, మంద పెంటారెడ్డి కోశాధ్యక్షుడు.

గ్రంథాలయమునకు కార్యదర్శి పి. సత్యనారాయణ. కె. మాధవరావు, ఆ. సత్యనారాయణ, ప్రకాశ్ (సభ్యులు).

సంక్షిప్తవార్తలు

శ్రీనగరులో నెహ్రూ

శ్రీనగర్, జులై 7: ప్రధాని నెహ్రూను నిన్న ప్రజాస్వామ్య జాతీయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఆ. ఎం. సాదిక్ కలిసి 90 నిమిషాల పాటు కాశ్మీర్ పరిస్థితిపై చర్చలు జరిపారు. నేటి ఉదయం నెహ్రూ ఢిల్లీకి బయలుదేరారు, ప్రభుత్వాధినేతలంతా వీడ్కోలిచ్చారు.

సమ్మెలో పాల్గొనరాదని తంతి తపాలా శాఖ (మద్రాసు) నిర్ణయం

మద్రాసు, జూలై 7: జూలై 11 నుండి జరిగే కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెలో ప్రస్తుత దేశకాల పరిస్థితుల దృష్ట్యా పాల్గొనరాదని తంతి తపాలా శాఖ ఉద్యోగుల సంఘ మద్రాసు సర్కిల్ కార్యవర్గం నిర్ణయించినది. సమ్మెలో పాల్గొన వలదని మాజీ ఉద్యోగుల సంఘం కూడ కోరబడింది.

ఇటలీలో ఉద్రిక్తత

రోం, జూలై 7: గతరాత్రి పార్లమెంటు దిగువ సభలో జరిగిన సమరం, వీధులలో కొట్లాటల ఫలితంగా నేడు ఇటలీ అంతా ఉద్రిక్త పరిస్థితి అలముకొన్నది. సుమారు 65 గురు పోలీసులు గాయపడ్డారు. వీరిలో నల్గురు పార్లమెంటు సభ్యులున్నారు. 350 మంది ప్రదర్శకులు అరెస్టు చేయబడినారు. ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఉద్దేశించబడిన కమ్యూనిస్టు ఉద్యమమే యిదని వ్యాఖ్యానించబడుతున్నది. కమ్యూనిస్టు-ఫాసిస్టు వర్గాల వైషమ్యం శిఖరస్థాయినందుకోవడమే దీని అంతార్థమంటున్నారు.

సమ్మెకాలంలో పనిసాగేందుకు కొత్తవారి రిక్రూట్ మెంట్

అలహాబాద్, జూలై 7: సమ్మెకాలంలో పని చేయడానికి యిక్కడి తంతి తపాలాశాఖ ప్రతిపక్ష దళానికి చెందిన అనేకమందిని రిక్రూట్ చేసుకొన్నది.

రైల్వే అధికారులుకూడ అవసరమైనప్పుడు ఉపయోగ పడడానికి అనేక మందిని సిద్ధం చేసుకొంటున్నట్లు తెలుస్తున్నది. సమ్మెలో 15,000 మంది కేంద్ర ఉద్యోగులు పాల్గొంటారని స్థానిక ఉద్యోగుల సంఘం ప్రకటించినది.

సమ్మెలో చేరరాదని నిర్ణయం

మధురై, జూలై 7: రైల్వే కాలనీలోని రైల్వేవారు యిక్కడ సమావేశమై జూలై 11 నుండి సమ్మె చేయాలని కొందరు రైల్వే వారు తీసుకొన్న నిర్ణయాన్ని వ్యతిరేకించాలని నిర్ణయించారు. కొత్త స్కేళ్ల అమలుకు ఉత్తర్వులు జారీ చేయబడుతుండగా ప్రస్తుత సమయంలో సమ్మె సక్రమం కాదని వారొక తీర్మానం చేశారు.

నాసిక్‌లో ఏర్పాట్లు

నాసిక్, జూలై 7: నాసిక్ లో తంతి తపాలాశాఖాధికారులు సమ్మెకాలంలో పనిచేయడానికి అనేకమంది విద్యార్థుల్ని రిక్రూట్ చేసి శిక్షణ యిస్తున్నారు.

రక్షణ ఉద్యోగుల వ్యతిరేకత

న్యూఢిల్లీ, జూలై 7: అఖిలభారత రక్షణశాఖ సివిలియన్ గుమస్తాల సంఘం దేశమంతటాగల ఆర్డనెన్స్ డిపోలు, ఇ. ఎం. ఇ. వర్క్‌షాపులు, టి. డి. వర్క్‌షాపులు మున్నగు వాటిలో పనిచేసే ఉద్యోగులు సమ్మెను వ్యతిరేకించాలని ఆదేశిస్తూ ఒక సర్క్యులర్ పంపింది.

అవతార్ మెహరుబాబా మౌన దినం

విజయవాడ, జులై 7

అవతార్ మెహర్ బాబావారి 35 వ వార్షిక మౌనదినము జులై 9వ తేదీ రాత్రి 8 గంటల నుండి 10 జులై రాత్రి 8 గంటల వరకు బాబా భక్తులెల్లరు సంపూర్ణమైన మౌనమును బాబా ఆజ్ఞప్రకారము పాటించి జరుపవలసినదిగా విజయవాడ మెహర్ మండలివారు సూచించుచున్నారు.

చెరకు భూసార సర్వే పథకం

హైద్రాబాద్, జులై 7

ఆంధ్రలో చెరకు, భూసార సర్వే పథకాన్ని అమలు పరచడానికి 1961 మార్చి 31వ తేదీవరకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మూడు ఫ్యాక్టరీ మండలాలైన పిఠాపురం, తణుకు, చల్లపల్లెలలో ఈ పథకం అమలుపరచబడుతుంది. ఈ పనిలో సహకరించడానికి యీ ఫ్యాక్టరీలవారు అంగీకరించారు.

చింతపల్లి పంచాయతీ సమితి గ్రామ పంచాయతీల సభ్యులకు శిక్షణ

చింతపల్లి, జులై 7

చింతపల్లి పంచాయతీ సమితి నల్లగొండజిల్లాలోగల జౌనూతుల జెల్లిగూడ, చేపూరు, నడికూడ, గుర్రంపోడు, చింతగూడ గ్రామ పంచాయతీలయొక్క ఉపసర్పంచులు సభ్యుల శిక్షణ తే. 22-6-60 నుండి జౌనూతుల గ్రామములో జరుపబడెను. వివిధ విస్తరణాధికారులు ప్రసంగించిరి.

పంచాయత్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పర్యవేక్షణలో శిక్షణశిబిరము జరుపబడెను. చింతపల్లి పంచాయతీసమితిఅధ్యక్షులు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మాట్లాడిరి.

న్యూయార్క్ ప్రత్తి

నూయార్క్, జులై 7

ప్రారంభం	31. 05
ముగింపు	31. 05

ప్రకటన
హైద్రాబాద్, అబిడ్‌రోడ్‌లో గద్వాల వ్యాండ్‌లూమ్ సెంటర్ మొదటిఅంతస్తులో నివసించుచున్న R బాబూరావు(తండ్రిహీరోషా) అనబడే నేను అబిడ్‌రోడ్‌లోని దాస్ కాంపౌండ్ ఎదుటగల గుల్‌బాగ్ గ్యారేజివద్దగల స్థలము, మున్సిపల్ నెం.4-1-359పెడుతో సహా దీనికి హద్దులు, తూర్పు: సాగర్ టాకీసుకు పోవు మెయిన్ రోడ్, పడమర: శ్రీ కిర్లోస్కర్ కాంపౌండు, ఉత్తరం: హనుమాన్ టేకిడికి వెళ్ళే రోడ్, దక్షిణం: ఆర్. బాబురావు బిల్డింగ్‌ల మధ్యగల దానిని శ్రీ రాజా ధన్‌రాజ్‌గిరి, చల్లా రాజా బహద్దూర్ నర్సింగిర్జి, నివాసము గ్యాస్ బాగ్ హైద్రాబాద్. ప్రస్తుతనివాసము బొంబాయినుండి రు. 14,175లకు కొనుటకు నిశ్చయించుకొని రు. 4,500/- అడ్వాన్సు చెల్లించి యున్నాను.

కావున పైన పేర్కొనబడిన స్థలమునకు ఎవరికయిన ఏవిధమైన హక్కు లేక అభ్యంతరము వుండేయెడల యీ ప్రకటన తేదీనుండి వారమురోజులలోపున దిగువవారితో సంప్రదించవలెను. తరువాత వచ్చు ఎట్టి అభ్యంతరములైనా అంగీకరించబడవు.

ఆర్. బాబురావు,
గద్వాల వ్యాండ్‌లూమ్ సెంటర్,
అబిడ్‌రోడ్, హైద్రాబాద్.

(మొదటిపేజి తరువాయి)

సతంత్రపార్టీసభ్యులు శ్రీ పి.రాజగోపాల నాయుడు, వి.వి. శివయ్యగారలుప్రతిపాదించినసవరణను, ప్రభుత్వ మార్పులతోసవరించి 8 వ క్లాజును సభ ఆమోదించింది.

మార్గేజి విడుదలచేసిన భూమి నితిరిగి యిచ్చే అంశానికి సంబంధించిన 9 వ క్లాజు పరిశీలనను సభ వాయిదా వేసింది.

అదనపు భూముల్ని తీసుకొని నష్టపరిహారం యివ్వడానికి సంబంధించిన 10 వ క్లాజుకు స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పి. రాజగోపాల నాయుడు రెండు సవరణల్ని ప్రతిపాదించారు. నష్టపరిహారం మార్కెట్ విలువతో సమానముగా ఉండాలనీ, భూమినితీసుకొన్న వెంటనే కాండ్లరూపంలోగాక రొక్కరూపంలో దాన్ని చెల్లించాలనీ యీ సవరణలలో కోరబడింది.

ఆ నష్టపరిహారం న్యాయమైనదో, కాదో శాసనసభ నిర్ణయించాలని స్పీకర్ అన్నారు. ఆపరిహారం సరిపోతుందో లేదో కోర్టులు నిర్ణయించరాదన్నారు. సభ రెండు సవరణల్నీ తోసివేసింది.

ఎక్కువచర్చ లేకుండానే నష్టపరిహారం క్లెయిమ్‌కు సంబంధించిన 11 వ క్లాజు ఆమోదించబడింది.

సభ ఆతరువాత కమతాల మార్పిడులకు సంబంధించిన 12వ క్లాజును చేపట్టినది. అక్రమబదిలీలను రద్దుచేయడానికి ఉద్దేశిస్తూ శ్రీ గుజ్జల ఎల్లమందారెడ్డి (కమ్యూ) ఒక సవరణను ప్రతిపాదించారు. ఈ సవరణనుచేర్చకపోతే అసలు మిగులుభూమే ఉండదని ఆయనన్నారు. ఈచట్టంనుండి తప్పించుకోడానికి భూస్వాములు చాలభూములను బదిలీచేస్తారన్నారు. ఈ సవరణ 78-21 ఓట్లతో వీగిపోయింది. స్వతంత్రపార్టీసభ్యులు కాంగ్రెసుతో ఓట్లు చేశారు. క్లాజు ఆమోదించబడింది.

భవిష్యత్‌లో సేకరించేభూములపై పరిమితికి సంబంధించిన 13వ క్లాజు పరిశీలన వాయిదాపడింది. 14 వ క్లాజు చర్చలేకుండానే ఆమోదించబడింది.

పశుగ్రాసపు భూములకు ప్రత్యేకమినహాయింపులు కల్గించే 15 వ క్లాజును కమ్యూనిస్టు సభ్యులు వ్యతిరేకించారు. శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు (కమ్యూ) ఈక్లాజువలన పచ్చిక బయళ్లపేర భూస్వాములు చాలభూమిని నిలుపుకోడానికి వీలవుతుందన్నారు. శ్రీ బీరెట్టి అప్పారావు (స్వతంత్ర) ఈచట్టం అమలుకు రాకముందు ఐదేండ్ల కాలంలో ఎప్పుడయినా పంట పండించినా అది పచ్చికబయలుక్రిందికి రాదనే క్లాజులోని వివరణను తొలగించాలని ఒకసవరణను ప్రతిపాదించారు. ఈసవరణను 60-21 ఓట్లతో త్రోసివేసి క్లాజును సభ ఆమోదించింది. 7 గురు స్వతంత్రపార్టీ సభ్యులు తటస్థముగా ఉన్నారు.

ఈబిల్లుపై క్లాజువారీ పరిశీలన లేపు తిరిగి కొనసాగుతుంది.

చైనా-ఘానా దౌత్య సంబంధాలు

పెకింగ్, జులై 7

చైనా-ఘానా దేశాల మధ్య దౌత్య సంబంధాలు యేర్పాటు చేసుకొని రాయబారులను పంపుకొనుటకు ఉభయదేశాలు ఒక నిశ్చయానికి వచ్చినటుల నిన్నరాత్రి చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించినది. పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించిన నల్లఆఫ్రికా రాజ్యాలలో ఘానా రెండవది పెకింగును గుర్తించిన మొదటి ఆఫ్రికా రాజ్యం గినియా.

చైనాప్రభుత్వము ఆఫ్రికా యాత్రాత్మక ప్రభుత్వముతో త్వరలో దౌత్య సంబంధాల నెలకొల్పు కొనగలదనికూడా ప్రకటించబడింది.

దివాన్ దేవిడిపద్ద 10-7-1960
ఆదివారం ఉ॥ 10-0 గం.
గొప్పవేలం
పడగొట్టబడిన దేవిడిలనుండి సేకరించబడిన టేక్‌వుడ్ దూలములు, రాట్టర్లు, తలుపులు, కిటికీలు, ఇంక్ షీట్లు, ఐరన్ బీమ్స్, గర్డర్లు మరియు అనేకములైన నిర్మాణపు వస్తువులు, గౌరవనీయులైన నైజామ్ నవాబ్ ప్రయివేటు ఎస్టేటుకుచెందిన హెచ్ మొబైల్ డాడ్జి మోడల్ 1928, సింగర్ 1928 మోడల్స్ ఎ 3 మోటారు కార్లు, ఫర్నిచర్ క్రాకరి, కట్లరి, రూరీలు, వైకిళ్ళు, స్టీల్ అలమరాలు, ఉపయోగించబడిన ఫర్నిచర్ మరియు అనేక అలంకరణ వస్తువులు గలవు.
జులై 9 శనివారం తనిఖి.
జి. మూసా అండ్ సన్స్,
అక్షనీర్స్:
దివాన్ దేవిడి: ఫోన్: 5111

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
టెండర్ నోటీసు
దిగువ సుదాహరించిన పనులకు పి. డబ్ల్యు. డి. మరియు ప్రఖ్యాత సంస్థలలో రిజిస్టరైన కంట్రాక్టర్లనుండి దిగువ సంతకముచేసినవారు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా ఖరీదు రు.	పనియొక్క అంచనా ఖరీదులో 1 శాతం డిపాజిట్ పైకము	టెండరు ఫారం ఖరీదు రు.	పనిప్రారంభమయినదినము గడువు
1.	రామగుండం రైల్వేస్టేషన్‌నుండి గోదావరిఖనివరకు రైల్వేసైడింగ్ (0 మైలు నుండి 6 మైలు వరకు) మొదటి సెక్షనుకు భూమి చదును పని యేర్పాటు.	3,69,000/-	3,690/-	5/-	టెండరు అంగీకరించిన తేదీ తరువాత 9 మాసములు
2.	రామగుండం రైల్వేస్టేషన్‌నుండి గోదావరిఖనివరకు రైల్వేసైడింగ్ (6 మైలు నుండి 9 వరకు) మొదటి సెక్షనుకు భూమి చదును పని యేర్పాటు.	6,84,000/-	6,840/-	5/-	టెండరు అంగీకరించిన తేదీ తరువాత 15మాసములు

1. టెండర్లు 1-8-1960 మధ్యాహ్నము 12-0 గం॥ వరకు అంగీకరించబడును.
2. టెండర్లు 4-8-1960 సా॥ 4-0 గం. తెరువబడును.
3. పైన పేర్కొనబడిన రెండు అంశములకు విడిగా టెండర్లు పంపవలెను.
4. పంపించేటెండర్లు అన్నివిషయములు పూర్తి చేసి పంపవలెను. అసంపూర్తి టెండర్లు నిరాకరించబడును.
5. టెండరు ఫారము, క్వాంటిటీలు అండ్ స్పెసిఫికేషనుల షెడ్యూళ్లలో పే మాస్టర్ సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్.కొత్తగూడెం కాలరీస్ P.O. లేక ఏజంట్ తాండూర్ కాలరీస్, బెల్లంపల్లి P.O. మరియు సెక్రటరీస్, సింగరేణి, కాలరీస్ కంపెని లిమిటెడ్, మెహర్ మంజిల్ రెడ్ హిల్స్, ఖైరతాబాద్ P.O. హైద్రాబాదుదక్కన్-4ల నుండి ఆఫీసు పని చేయు రోజులలో సా. 2-0 నుండి 5-0 గం. మధ్యన పైన పేర్కొనబడిన పనికి ఎదురుగా చూపబడిన ఖరీదు చెల్లించి పొందవచ్చును.
6. కోరబడిన డిపాజిట్ పైకమును, పే మాస్టర్ సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ P.O. లేక ఏజంట్ తాండూరు కాలరీస్ బెల్లంపల్లి P.O. మరియు సెక్రటరీస్ సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్ మెహర్ మంజిల్ రెడ్ హిల్స్, ఖైరతాబాద్ P.O. హైద్రాబాద్, దక్కన్-4 (ఆం.ప్ర) వారి కార్యాలయములలో నగదు లేక గవర్నమెంటు సెక్యూరిటీలలో చెల్లించవలెను.
7. గెలుపొందిన టెండరుదారు అగ్రిమెంటుబాండుపై సంతకంచేయు సమయమున పనియొక్క అంచనా మొత్తములో 1 శాతము ఆదనపు డిపాజిట్ పైకము చెల్లించవలెను.
8. ఈపని సెంట్రల్ రైల్వే స్పెసిఫికేషనులప్రకారము నిర్వహించబడవలెను.
9. ఏవిధమైన కారణములు చూపక, ఏటెండరునయిన పూర్తిగాకాని లేక కొంత భాగముకాని లేక అన్నిటెండర్లను అంగీకరించుటకు లేక నిరాకరించుటకు దిగువ సంతకము చేసినవారు హక్కుగలిగి యున్నారు.

జనరల్ మేనేజర్,
సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్,
కొత్తగూడెం కాలరీస్, P.O. (ఆం. ప్ర.)

టెంటర్ నోటీసు
దిగువ సుదాహరించిన 3 లారీలు కొనుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఈ లారీలను షక్కర్ నగర్ (సెంట్రల్ రైల్వే) లోని మా ఫ్యాక్టరీలో పనిరోజులలో మామూలు ఆఫీసువేళలలో తనిఖీ చేసుకోవచ్చును. టెండరు నిబంధనలు సెట్టుకు రు. 1- చెల్లించిన ఈకార్యాలయమునుండి పొందవచ్చును. ప్రతి లారీకి రు. 500/- కోరబడిన డిపాజిట్ పైకము నగదు లేక "గుడ్ ఫర్ పేమెంట్" అని షెడ్యూల్డు బ్యాంక్‌చే సర్టిఫై చేయించిన చెక్కులను టెండరు వెంట జతపరచవలెను.
(1). ఛేవర్‌లెట్ 3 1/2 టన్నులు లీఫ్‌లెండ్ మోడల్ 500 గ్యాలనులు పట్టే ట్యాంక్ ఫిట్ చేయబడి యున్నది.
(2). ఫోర్డు 3 1/2 టన్నులు, 1938 మోడల్ 5.0 గ్యాలనులు పట్టే ట్యాంకు ఫిట్ చేయబడియున్నది.
(3). ఛేవర్‌లెట్ 3 1/2 టన్నులు లీఫ్‌లెండ్ మోడల్, 700 గ్యాలనులు పట్టే ట్యాంకు ఫిట్ చేయబడియున్నది.
సేల్స్ ఆఫీసర్,
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్, పవర్ ఆల్‌కహాల్ ఫ్యాక్టరీ,
పోస్టుబాక్స్ నెం. 117, ఫతేమైదాన్‌రోడ్, హైద్రాబాద్ (ఆం.ప్ర.)

5 వ సంయుక్త వారము
ఏసియాటిక్ ప్రొడక్షన్స్
* పతంగ్ *
తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, ఉల్హాస్, రాజ్ మెహర, అచల, మనోరమ, రణ్‌ధీర్, ఓంప్రకాష్.
దర్శకత్వం: హర్‌గోవింద్...సూరజ్ ప్రకాష్. సంగీతం: చిత్రగుప్త.
లిబర్టి - హైద్రాబాదు.
ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥
శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.
(Nima)

Edited Printed and Published by N. NarothamReddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda printing Press Hyderabad A. P.